
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

ఖమ్మం

KHAMMAM

శుక్రవారం, 21 జూన్ 2024





ఆంధ్రలో విలీనమైన యటపాక గ్రామం



ఆ ఐదూళ్లు వచ్చేనా!?

రాష్ట్ర విభజన మూలంగా ఏపీ పరిధిలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను తిరిగి భద్రాద్రిలో విలీనం చేయాలని గత దశాబ్దకాలంగా భద్రాద్రి వాసులు ఎదురు చూస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తలుచుకుంటే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని భద్రాద్రివాసులు విశ్వసిస్తున్నారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పక్షాలన్ని యటపాక, గుండాల, పురుషోత్తపట్నం, పిచుకల పాడు, కన్నాయిగూడెంలను భద్రాద్రిలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తున్న విషయం విదితమే. ఈ విషయమై రాజకీయ పక్షాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలు, బంద్‌లకు పిలుపునిచ్చిన సందర్భాలున్నాయి. రాష్ట్రపతికి, ప్రధానికి, కేంద్ర మంత్రులకు, రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలకు, గవర్నర్‌లకు వినతిపత్రాలు అందజేసిన సందర్భాలూ ఉన్నాయి. ప్రస్తుతం ఇటు తెలంగాణలో, అటు ఏపీలో అనుకూలమైన ప్రభుత్వాలు అధికారాన్ని చేపట్టడంతో విలీన వివాదానికి తెరపడుతుందని ఆశిస్తున్నారు.

- ఏపీలో కలిసిన భద్రాచలం ఐదు పంచాయతీలపై మళ్లీ ఆశలు
- తిరిగి తెలంగాణలో విలీనం చేయించడంపై కాంగ్రెస్ హామీ
- అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలోనూ ప్రస్తావన
- ఇరురాష్ట్రాల సీఎంల మధ్య సానుకూల సంబంధాలు ఉండటంతో ఆశలు
- భద్రాద్రి అభివృద్ధికి ఆటంకంగా స్థల సమస్య
- చెత్త డంపింగ్‌కూ ప్రదేశం లేని దుస్థితి
- ఆ ఊళ్లు కలిస్తే రామయ్య భూముల వివాదానికీ పరిష్కారం

భద్రాచలం, జూన్ 20: ఇటు తెలంగాణలో, అటు ఏపీలో ఇరువురు సీఎంల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండటంతో ఏపీ పరిధిలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను తిరిగి భద్రాద్రిలో విలీనం చేయడం సులభతరమవుతుందని భద్రాద్రి వాసులు భావిస్తున్నారు. బీజేపీకి చెందిన నాయకులు సైతం తొలి నుంచి ఐదు పంచాయతీలపై సానుకూలంగా స్పందించడం కేంద్రంలో బీజేపీ సర్కారు మోదీ నాయకత్వం కొలువుదీరడంతో ఐదు పంచాయతీలు తిరిగి భద్రాచలంలో విలీనమవుతాయనే ఆశ సర్వత్రా వ్యక్తమవుతోంది. ఈ పరిస్థితుల్లో ఇందుకు సంబంధించిన ప్రక్రియ త్వరలోనే చేపట్టేందుకు భద్రాద్రికి చెందిన పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు ప్రజా ప్రతినిధులందరూ కలిసి రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను కలిసి మరోసారి ఐదింటిపై సానుకూలంగా స్పందించాలని కోరనున్నట్టు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే పలువురు భద్రాద్రివాసులు కసరత్తు చేపట్టారు.

దశాబ్దకాలంగా అభివృద్ధికి దూరంగా భద్రాద్రి

రాష్ట్ర ఆవిర్భావం నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో ఉన్న ఏడు మండలాలు పోలవరం ముంపు పేరుతో ఏపీ పరిధిలోకి వెళ్లాయి. ఇందులో మండల పరిధిలోని భద్రాచలం గ్రామ పంచాయతీ మినహాయించి మిగిలిన భూ భాగమంతా ఏపీలో విలీనమైంది. దీంతో భద్రాద్రి ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. భద్రాద్రిలో నిత్యం సేకరించిన చెత్తను డంప్ చేయడానికి కనీసం డంపింగ్ యార్డు కూడా లేని దుస్థితి ఉంది. దీంతో అధికారులు గోదావరి నదీ తీరంలోని కరకట్ట లోపలి భాగంలో చెత్తను డంప్ చేస్తున్నారు. అలాగే పట్టణంలోని వివిధ కీలక ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు పట్టణంలో స్థలం లేకపోవడం ఇతరత్రా కారణాల పేరుతో ఇతర ప్రాంతాలకు తరలించారు. అంతేకాదు నాడు జిల్లా కేంద్రంగా భద్రాచలం ఆవిర్భవించనుందని తెలంగాణ ఉద్యమకారులు చేసిన ప్రకటన ఆచరణకు నోచుకోని పరిస్థితి నెలకొంది. భద్రాచలంలో ఏదైనా అభివృద్ధి పనులు చేద్దామన్నా స్థల సమస్యే ప్రధాన ఆటంకంగా ఉందంటూ అధికారులు ప్రజా ప్రతినిధులు వాపోతున్నారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు సానుకూలంగా స్పందిస్తే దశాబ్దకాల సమస్యకు పరిష్కారం లభిస్తుందని భద్రాద్రివాసులు ఎదురుచూస్తున్నారు.

ఆక్రమణ చెరలో రామయ్య భూములు

రామాలయం తెలంగాణలో, రామయ్య భూములు ఆంధ్రా పరిధిలో ఉండటంతో పరిపాలన పరంగా సాంకేతికపరమైన సమస్యలు తలెత్తుతున్నట్లు దేవస్థానం వర్గాలు కొంతకాలంగా పేర్కొంటూనే ఉన్నాయి. భద్రాద్రికి కూతవేటు దూరంలో ఉన్న అల్లూరి జిల్లా యటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలోని 889ఎకరాల్లో అత్యధిక శాతం ఆక్రమణలోనే ఉన్నాయి. ఇటీవల వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వంలోని పలువురు ప్రజా ప్రతినిధుల అండ చూసుకొని స్థానికంగా కొందరు వ్యవహరించిన తీరు భద్రాద్రి దేవస్థానం అధికారులనే ఇబ్బందులకు

(మిగతా 6వ పేజీలో)



ఖమ్మంలో టీయూడబ్ల్యూజే మహాసభల ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న భట్టి

మీడియా స్వేచ్ఛను కాపాడుతాం..

- జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం అవసరమే : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- నా రాజకీయ జీవితంలో జర్నలిస్టుల సహకారం మరువబోను: మంత్రి తుమ్మల
- ఖమ్మంలో ముగిసిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర మహాసభలు

6



చింతకాని అంగన్‌వాడీ కేంద్రంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఫటాఫట్... ధనాధన్...

వివరాలు : 6లో

- చింతకాని మండలంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మిక తనిఖీలు
- ప్రజలతో మాటామంతీ.. సమస్యలపై ఆరా.. అధికారులకు అక్కడికక్కడే ఆదేశాలు
- కల్యాణలక్ష్మి దరఖాస్తుపై గెజిటెడ్ సంతకం..
- తనదైన మార్క్ చూపిస్తున్న కలెక్టర్

తొలగిన కరెంటు కష్టాలు

- మధిరలో నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా
- 2022 వరకు ఏపీ నుంచే సరఫరా
- తెలంగాణ పరిధిలోకి వచ్చిన తర్వాత తీరిన సమస్యలు

6



చిన్న గాలి దుమారం వచ్చినా కరెంట్ కట్... కొద్దిపాటి వర్షం చినుకులు పడినా కరెంట్ కట్. ఆంధ్రాలో ఏ చిన్న సమస్య వచ్చినా మధిర సబ్ డివిజన్‌లో కరెంట్ పోతుంది. రోజుల తరబడి అంధకారమే.. ఇది గతం. ఇప్పుడు ఆ సమస్యలన్నీ తీరిపోయాయి. ఆంధ్రా నుంచి కరెంట్ బాధలు తప్పాయి. 'మన కరెంట్ మనకే కావాలి' అనే లక్ష్యంతో పెద్దగోపతి నుంచి మధిరకు తెలంగాణ కరెంట్ సరఫరా జరుగుతోంది. దీంతో ఎన్నో దశాబ్దాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు విద్యుత్ సమస్యలు తీరి, నిరంతరం విద్యుత్ వెలుగులు అందుతున్నాయి. ఇప్పుడు చిన్న గాలి దుమారం కాదు, పెద్ద తుఫాన్ విపత్తు సంభవించినా గంటల వ్యవధిలోనే సమస్య పరిష్కారమవుతుంది. ఇది మధిర విద్యుత్ అధికారుల ఘనత. - మధిర




నులి పురుగుల మందులను పంపిణీ చేస్తున్న డీఎంహెచ్‌వో మాలతి

నులిపురుగుల నివారణ షురూ

జిల్లావ్యాప్తంగా పాఠశాలల్లో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 20: నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజోల్ మాత్రలు మింగించే కార్యక్రమం గురువారం జిల్లావ్యాప్తంగా మొదలైంది. నగరంలోని ఎన్నెస్పీ క్యాంప్ ఆవరణలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.మాలతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడుతూ జిల్లాలో ప్రతి విద్యార్థి ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లాలో 1 నుంచి19 ఏళ్ల వయస్సు పిల్లలందరికి ఈ మాత్రలు మింగించనున్నట్టు తెలిపారు. అన్ని స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మందుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఆమె తెలిపారు. పిల్లలకు రక్తహీనత నుంచి కాపాడి వారి ఆరోగ్యం మంచిగా ఉంటే చురుగ్గా, చదువుతారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భీమారది, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, డాక్టర్ ప్రమీల, ఎంఈవో శ్రీనివాస్, స్థానిక హెచ్ఎం శంకర్‌రావు పిల్లలకు మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది, ఐసీడీఎస్, స్థానిక వైద్యాధికారి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎట్టకేలకు 'ఎగ్జిట్స్'

ఫలించిన మంత్రి తుమ్మల కృషి

- గ్రీన్‌ఫీల్డ్ హైవేలో వేంసూరు, లింగాల వద్ద ఎగ్జిట్ రోడ్‌ల మంజూరు
- ప్రతిపాదిత పనులకు నిధుల మంజూరుకు ఆమోదం
- సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరం
- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న మంత్రి

సత్తుపల్లి, జూన్ 20: సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన హామీ నెరవేర్చుకున్నారు. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే (ఎన్‌హెచ్ 365బీజీ)లో ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలన్న ప్రజల కోరిక మేరకు తుమ్మల చేసిన ప్రయత్నాలు ఫలించాయి. చివరకు ఆయన ప్రతిపాదించిన ప్రాంతాల్లో ఎగ్జిట్‌లు మంజూరు చేయటంతోపాటు నిధులకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తుమ్మల బీఆర్ఎస్ ప్రభుత్వంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రిగా పని చేసే సమయంలో ఖమ్మం జిల్లాకు పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల కోసం కృషి చేసి మంజూరు చేయించారు. వీటిలో ఖమ్మం-సూర్యాపేట రహదారి పూర్తిగా వినియోగంలోకి రాగా, ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే భూ సేకరణ వేగవంతం చేసేందుకు, పరిహారం కూడా ఆశించిన మేర ఇప్పించేందుకు అప్పటి మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్టు అండ్ హైవేస్ కార్యదర్శి గిరిధర్‌తో పలు సందర్భాల్లో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.

ఎగ్జిట్‌ల మంజూరు కోసం...

ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ మొదటి అలైన్‌మెంట్‌లో ఆంధ్రప్రదేశ్‌లోని చింతలపూడి సమీపంలో రేచర్ల వద్ద ఒక ఎంట్రీ, ఎగ్జిట్ ఇచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని పెనుబల్లి మండలం చింతగూడెం (ముత్తగూడెం)వద్ద మాత్రమే ఎగ్జిట్, ఎంట్రీ ప్రతిపాదించారు. దీంతో సత్తుపల్లి-వేంసూరు మధ్య వేంసూరు సమీపంలో, కల్లూరు-మధిర రోడ్డులో లింగాల సమీపంలో ఎంట్రీ ఎగ్జిట్‌లు ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతూ వచ్చారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల ప్రజలు తుమ్మలను కలిసి విన్నవించారు. ఎన్‌హెచ్ఏఐ నిబంధనల మేరకు నిర్ణీత దూరంలో మాత్రమే ఎంట్రీ, ఎగ్జిట్‌లు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. కాని స్థానిక ప్రజల విన్నపాన్ని దృష్టిలో ఉంచుకొని ఎగ్జిట్ కోసం ప్రయత్నిస్తానని, మంజూరు చేయించే బాధ్యత తనదేనని కూడా హామీ ఇచ్చారు.

ఈ మేరకు ఆయన పలు సందర్భాల్లో ఎన్‌హెచ్ఏఐ అధికారులతో మాట్లాడారు. కేంద్ర రోడ్లు, రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి స్థానిక ప్రజల డిమాండ్‌ను తీసుకెళ్లి ఆయనను స్వయంగా కలిసి ఎగ్జిట్‌ల మంజూరుకు కృషి చేశారు. ఫలితంగా వేంసూరు వద్ద, కల్లూరు మండలం లింగాల వద్ద ఎగ్జిట్‌లు మంజూరయ్యాయి. వీటిని నిర్మించేందుకు ప్రతిపాదిత నిధులకు ఆమోదం కూడా లభించింది. వేంసూరు వద్ద ఎగ్జిట్ కోసం రూ.47.92కోట్లు, లింగాల వద్ద ఎగ్జిట్ కోసం రూ.51.12కోట్ల నిధులకు సంబంధిత అధికారులు ఆమోదం తెలిపారు.

మూడు రహదారుల అనుసంధానం

గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భాగంగా మొదట్లో ప్రతిపాదించిన పెనుబల్లి మండలం చింతగూడెం వద్ద ఎగ్జిట్ ఏర్పాటుతో జగదల్‌పూర్-విజయవాడ హైవే వాహనాలతోపాటు, ఆంధ్రాలోని ఎన్టీఆర్ జిల్లా వాసులకు, తెలంగాణాలోని ఖమ్మం జిల్లా పెనుబల్లి పరసర ప్రాంతాల వాహనదారులకు ఉపయోగకరంగా ఉంటుంది. తాజాగా వేంసూరు వద్ద ఎగ్జిట్ ఏర్పాటుతో సత్తుపల్లి-విజయవాడ వాహనదారులకు, లింగాల వద్ద ఎగ్జిట్ ఏర్పాటుతో కల్లూరు-మధిర రహదారికి అనుసంధానం కానుంది.

ప్రజలకు అనువుగా జాతీయ రహదారులు

ఎన్‌హెచ్ అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 20: జిల్లా ప్రజలకు అనువైన జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలని, ప్రాంతాల వారీగా జాతీయ రహదారులపైకి జిల్లా నుంచి వాహనాల రాకపోకలు సాగేలా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. గురువారం ఖమ్మంలో మంత్రి తుమ్మల దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారుల నిర్మాణ పనుల వేగవంతంపై సంబంధిత ప్రాజెక్టు డైరెక్టర్‌తో సమీక్షించారు. కల్లూరు నుంచి మధిర రోడ్డు, సత్తుపల్లి నుంచి వేంసూరు రోడ్డుకు ఎగ్జిట్ పాయింట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం పట్టణంలోకి ప్రవేశం కోరకు మూడు మార్గాలను పరిశీలన చేయాలని ఆదేశించారు. దీంతో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిపాదనలకు జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ అంగీకరించారు.



గ్రీన్‌ఫీల్డ్ హైవేపై అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

కేటీపీఎస్‌లో కలకలం

- పాత ప్లాంట్‌లో షార్ట్ సర్క్యూట్
- స్విచ్ యార్డులో పని చేస్తుండగా ఘటన
- ఒకరి పరిస్థితి విషమం..



గాయపడిన కార్తీక్

పాల్వంచ, జూన్ 20: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ కేటీపీఎస్ పాత ప్లాంట్‌లో గురువారం ఉదయం జరిగిన షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ఇద్దరు ఆర్టిజన్లు గాయపడ్డారు. స్థానికులు, కార్మికుల కథనం ప్రకారం కేటీపీఎస్ 7వ దశ పరిధిలోని పాత ప్లాంట్ స్విచ్ యార్డులో మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఆర్టిజన్లు కార్తీక్, వెంకన్న మరమ్మతు పనులు చేస్తుండగా ఎర్త్ వైరు కనెక్ట్ చేసే క్రమంలో ఒక్కసారిగా బ్రేకర్ వద్ద షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. దీంతో కార్తీక్ రెండు చేతులు కాలి తీవ్ర గాయాలయ్యాయి. ప్రక్కనే ఉన్న వెంకన్నకు స్వల్ప గాయాలయ్యాయి. పక్కనే విధుల్లో ఉన్న కార్మికులు ఉన్నతాధికారులుకు సమాచారం అందించారు. వెంటనే వారిని కేటీపీఎస్ ఆసుపత్రిలో చేర్పించి ప్రాథమిక చికిత్స అందించారు. వెంకన్న స్వల్ప గాయాలతో బయట పడటంతో అతనిని ప్రాథమిక చికిత్స అనంతరం ఇంటికి పంపించారు. కార్తీక్ పరిస్థితి ప్రమాదకరంగా ఉందని భావించి హైదరాబాద్ తరలించారు.



యోగాతో ఆహ్లాదం.. ఆరోగ్యం

7

నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

మీడియా అకాడమీ చైర్మన్‌ను కలిసిన కలెక్టర్

● జర్నలిస్టుల ఇళ్లస్థలాలపై చర్చ

ఖమ్మం, జూన్20 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): టీయూడ బ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర మహాసభలకోసం ఖమ్మం విచ్చే సిన తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస రెడ్డిని గురువారం ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మర్యాదపూర్వ కంగా కలిశారు. చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఖ మ్మంలోని జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య గురించి కలెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. దాంతో పదిరో జుల్లో ఇళ్లస్థలాలు అందించేందుకు కృషిచేస్తామని కలెక్టర్ తెలిపా రు. ప్రెస్‌అకాడమీ చైర్మన్‌ను కలిసేందుకు వచ్చిన కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను టీయడబ్యుజే (ఐజేయూ) ప్రతినిధి బృందం ఘనంగా సత్కరించింది. ఇళ్ల స్థలాల సమస్య గురించి సంఘం నేతలు కలెక్టర్‌కు విన్నవించారు. 142 జీవోప్రకారం హౌసింగ్‌సొసైటీకి కేటాయించిన భూమిని సొసైటీకే అప్పగిస్తామని,



ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రక్రియను వేగవతం చేస్తామన్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం 23.2 ఎకరాల భూమిని త్వరలోనే అప్పగిస్తామని, సొసైటీ కూడా అందుకు సంబంధించిన ప్రక్రియను పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. ఇప్పటికే జర్నలిస్టుల ఇళ్లస్థలాలపై అధికారులతో చర్చించినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్‌అలీ, కార్యదర్శి రాంనారాయణ, జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడు యూనియన్ జిల్లా కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లానాయకులు నలజాల వెంకటరావు, మాటేటి వేణుగోపాల్, నర్వనేని వెంకటరావు, మైసా పాపారావు, కృష్ణమురారి, కనకం సైదులు ఉన్నారు.

తొలగిన కరెంటు కష్టాలు

మధిర, జూన్ 20: దశాబ్దాలుగా మధిర సబ్ డివిజన్‌కు ఆంధ్రాకు చెందిన చిల్లకల్లు నుంచి విద్యుత్ సరఫరా జరుగుతూ వచ్చింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా మధిర ప్రజలకు ఆంధ్రా కరెంట్ కష్టాలు తప్పలేదు. చిల్లకల్లు నుంచి విద్యుత్ సరఫరా అయ్యే లైన్ పొడవునా సుబాబుల్, జామాయిల్ తోటలే. అంతా ఆంధ్రా ప్రాంతం. ఇక్కడి ప్రజల విద్యుత్ సమస్యలపై అక్కడి అధికారులకు శ్రద్ధ ఉండేది కాదు. పైగా అక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా మధిరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయేది. దీంతో కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో.. కూడా అధికారులు చెప్పలేని పరిస్థితి ఏర్పడేది. ఈ సమస్యను అధిగమించడంలో మధిర విద్యుత్ శాఖ అధికారులు అనితర సాధ్యమైన కృషి చేశారు. సిబ్బందిలో స్థానికులు కూడా ఉండటం ఇందుకు తోడ్పడింది.

పెద్దగోపతి నుంచి తెలంగాణ కరెంట్

2022లో చిల్లకల్లు నుంచి విద్యుత్ లైన్ తప్పించిన అనంతరం, పెద్దగోపతి నుంచి విద్యుత్ లైన్ మంజూరైంది. ఇందుకు రూ.4.5కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. 148 టవర్లు నిర్మించి పెద్దగోపతి నుంచి మధిర 133కేవీ సబ్‌స్టేషన్‌కు కొత్తగా లైన్ వేశారు. దీంతో ఆంధ్రా కరెంట్ కష్టాలు తప్పి తెలంగాణ నుంచి మధిర సబ్ డివిజన్‌కు నాణ్యమైన విద్యుత్ నిరంతరాయంగా అందుతోంది. సింగిల్ ఫేజ్ కరెంట్ సమస్యను అధిగమించేందుకు మధిర టూటౌన్‌లో రూ.4కోట్లతో 33 కేవీ సబ్ స్టేషన్ నిర్మించారు. మరో రూ.2 కోట్లతో పట్టణ కరెంట్ సరఫరా వ్యవస్థను ఆధునీకరించారు. పట్టణాన్ని నాలుగు ఫీడర్లుగా విభజించి అవసరమైన మేరకు 42 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు కేబుల్స్ ఏర్పాటుచేశారు. పలు ప్రాంతాల్లో పాత కరెంట్ స్తంభాల స్థానంలో కొత్త కరెంట్ పోల్స్ ఏర్పాటుచేశారు.

మధిర మెయిన్ రోడ్డులో ఒకవైపే కరెంట్‌పోల్స్ ఉండటంతో రెండు వైపులా దుకాణాలకు రోడ్డుకు అడ్డంగా సర్వీసువైర్లు లాగి కనెక్షన్ ఇచ్చేవారు. ఆ పరిస్థితిని తొలగించి రెండు వైపులా లైన్ లాగి రోడ్డుగా అడ్డంగా ఉన్న వైర్లను తొలగించారు. 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 100, 160కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 4,25 కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 16, 63కేవీ ట్రాన్స్‌ఫార్మర్లు 4 కొత్తగా ఏర్పాటుచేశారు. పట్టణంలోని వన్‌టౌన్, టూటౌన్ మొత్తం త్రీఫేజ్‌గా మార్చారు. సింగిల్ ఫేజ్ లైన్ స్థానంలో ట్రిబుల్ ఫేజ్ లైన్‌ను ఏర్పాటుచేశారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయడంతో త్వరితగతిన ఆధునీకరణ పనులు పూర్తిచేశారు. దీంతో మధిరలో ఇప్పుడు నిరంతరాయంగా నాణ్యమైన త్రీఫేజ్ విద్యుత్ సరఫరా జరుగుతోంది. ఎర్రుపాలెం మండలంలోనూ విద్యుత్ ఆధునీకరణ పనులు కోటి రూపాయల ఖర్చుతో చేపట్టారు. ఎర్రుపాలెం మండల కేంద్రం మొత్తం త్రీఫేజ్ కరెంట్ క్రిందకు మార్చి త్రీఫేజ్ కరెంట్ సరఫరా చేస్తున్నారు. తరుచూ ఏర్పడే కరెంటు అవాంతరాలు తొలగిపోవడంతో ప్రజల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

మధిర సబ్ డివిజన్‌లో కనెక్షన్ల లెక్క..

మధిర సబ్ డివివజన్‌లో మధిరటౌన్, మధిర రూరల్, ఎర్రుపాలెం, మామునూరు నాలుగు సెక్షన్లు ఉన్నాయి. సబ్ డివిజన్‌లో 57,464 గృహాల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో మధిరలోనే 16,425 కనెక్షన్లు ఉన్నాయి. వీటికి నెలవారీగా డిమాండ్ రూ.3,82,32,000గా ఉంది. ఇందులో గృహజ్యోతి బిల్లులు పొందేవారు 20,179మంది ఉన్నారు. వీరికి నెలవారీగా రూ.81,06,000 సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుంది. ఇవికాకుండా వ్యవసాయ కనెక్షన్లు 10,160 ఉన్నాయి. వీటికి రూ.36,35,000 ప్రభుత్వం సబ్సిడీ ఇస్తూ ఉచిత కరెంట్ అందిస్తోంది. ఇదిలావుండగా, పట్టణంలోని ప్రధాన రోడ్లలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, బంజరాకాలనీలో గృహాల పైనుంచి వెళ్తున్న 11కేవీ వైర్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

లాభాదాయక సాగుపద్ధతును ప్రోత్సహించాలి: కలెక్టర్

కొత్తగూడెం, జూన్ 20 (ఆంధ్రజ్యోతి): ఐడీవోసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం భద్రాద్రి జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారులతో భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో సన్నకారు రైతులతో కొత్త తరహాలో వ్యవసాయం చేయించడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేదిశలో వ్య వసాయ విస్తరణ అధికారులు కృషి చేయాలని కోరారు. మునగసాగు ద్వారా, మునగకాయలు పండించి ఎకరంలో వరి, సాగు కన్న అధిక ఆదాయం పొధించవచ్చని, కా మారెడ్డి జిల్లాలో నిరూపణ అయిందని, ప్రతి వ్యవసాయ అధికారి కనీసం ఒక రైతును ఆ దిశలో ప్రోత్సహించాలని ఆదేశించారు.

రుణమాఫీ అందరికీ అందేనా..?

» పీఎం కిసాన్ అందని వారికి వర్తింప చేయకుంటే పరిస్థితి ఏమిటి?
» వివిధ బ్యాంకుల నుంచి రుణం పొందిన 1,38,187మంది రైతులు

కొత్తగూడెం, జూన్ 20 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ విషయంలో కృతనిశ్చయంతో అవసరమైన ప్రణాళికలు వేసుకుని విధి విధానాలను రూపొందిస్తుందని సమాచారం. ఈ నేపధ్యంలో 2018 డిసెంబరు 12వ తేదీ నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ వరకు ఒక్కొక్క కుటుంబానికి ఒకే విడతలో రూ.2లక్షలు మాఫీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దమవుతుందని తెలుస్తోంది. అయితే వాస్తవంగా ఈ రుణమాఫీ విషయంలో రైతులకు కొన్ని నిబంధనలను వర్తింపచేయాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలుస్తోంది.

రైతుకు సంబంధించిన పట్టాదార్ పాస్‌బుక్, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డును అర్హత నిర్ణయించాలనే ఆలోచనతో ఉంది. దీంతోపాటు ప్రధానమంత్రి కిసాన్‌యువజన పథకం అందని వారికి రైతు రుణమాఫీ వర్తింపచేయాలా.. వద్దా అనే ఆలోచనతో కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిశిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాలను విధి విధానాలను రూపొందించేందుకు క్యాబినెట్‌లో చర్చించిన తర్వాతనే ప్రభుత్వ ంఅధికారికగా ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రైతు రుణమాఫీ అందరికి అందుతుందా లేదా అనేది కూడా ప్రశ్నిలు తలెత్తుతున్నాయి. జిల్లాలో ఏజెన్సీ ప్రాంతం కావడం పలు మండలాల్లో రైతుల పేర్లపై పట్టాదార్‌పాస్ పుస్తకాలు సక్రమంగా లేనప్పటికి రైతుల పరిచయాలపై వారికున్న పరపతిపై బ్యాంకు అధికారులు రైతుల పంట పొలాలకు పెట్టుబడి నిమిత్తం రుణాలను సైతం అందచేశారు. కొందరికి ఎకరం, రెండు ఎకరాలు ఉండి పట్టాదార్ పాసుపుస్తకాలు ఉన్న వారికి కూడా మండలాలు, పట్టణాల పరిధిలో బ్యాంకులు ముందుకొచ్చి రుణాలను సైత ంఅందచేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన రైతులకు కూడా అయా బ్యాంకులు రుణాలను అంద జేశారు.



●భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1,38,187మంది రైతులు ఉన్నారు. వీరందరికి గత రాష్ట్ర ప్రభుత్వ హయం లో లక్ష రూపాయల లోపు దఫాల వారీగా రుణమాఫీ కొంద రికి మాత్రమే జరిగింది. మరి కొంద రికి రుణామాఫీ జరగలేదు. ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రతి రైతుకు బ్యాంకులో తీసుకున్న ఆ కుటుంబాలకు చెందిన రూ.2లక్షల రుణాలను ఒకే సారి మాఫీ చేస్తామని హామీ ఇచ్చింది. ఈ నేపధ్యంలో ఆ రుణాలను తప్పని సరిగా మాఫీ చేసేందుకు ముందుకొచ్చింది. ఈ నేపధ్యంలో కటాప్ తేదీని ఖరారు చేసినప్పటికీ గతంలో ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద ప్రతి ఏడాది రైతుకు రూ.6వేలు పెట్టుబడి కింద కేంద్ర ప్రభుత్వం అందచేసింది. అయితే ఆ పథకం కింద చాలా మంది రైతులకు ఈ పెట్టుబడి పథకం అందలేదు.

●ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం పీఎంకిసాన్ అందని వారికి వర్తింపచేయాలా.. వద్ద అన్న దానిపై పరిశీలన చేసేందుకు క్యాబినెట్‌లో చర్చించనుంది. వాస్తవంగా పీఎం కిసాన్ కింద అందని వారికి రుణమాఫీ జరగదని ప్రభుత్వం ఆలోచిస్తే చాలామంది రైతాంగానికి రుణమాఫీ జరిగేది కష్టసాధ్యంగా మారునుంది. ఇదే కాకుండ రైతులకు పాస్ బుక్, ఆధార్, రేషన్ ప్రణాళికంగా అర్హత అనే ఆలోచన ఉంటే పలువురు రైతులకు కూడా జిల్లాలో రుణమాఫీ జరిగే అవకాశం ఉండదనితెలుస్తుంది. రుణమాఫీకి అర్హులైన రైతు కుటుంబానికి గుర్తించేందుకు ప్రభుత్వం వీలైనంత వరకు 5 ఎకరాల్లోపు ఉన్న రైతులకు లేదా పది ఎకరాల్లోపు రైతులకు బ్యాంకు రుణాలను తీసుకున్న వారికి మాఫీ అంటే పలువురు రైతులకు రుణమాఫీ అందని ద్రాక్షలాగా మిగిలే అవకాశాల ఉన్నాయి. వీరిలో ఐటీ చెల్లిస్తున్న పలువురు రైతులు కూడ ఉన్నారు. తెల్లరేషన్‌కార్డు లేని రైతులు కూడా పలువురు ఉన్నారు. వారందరికి రైతు రుణమాఫీ జరుగుతుందా లేదా అనేది ప్రశ్నార్థంగా ఉంది.

●ఏజెన్సీ ప్రాంతంలో 1/70 ఉండటం వల్ల కొందరు రైతుల భూముల రెవిన్యూ రికార్డుల్లో ఎక్కుకపోవడం వల్ల కూడా రుణమాఫీ పథకం వర్తింస్తుందా లేదా అనేది కూడా అర్థం కాని పరిస్థితి నెలకొంది. జిల్లాలో మొత్తం రైతుబంధుపథకం ద్వారా 1,26,368మంది రైతులు లబ్ధి పొందుతున్నారు. బ్యాంకుల నుంచి మాత్రం 1,35,187 మంది రైతులు వివిధ బ్యాంకుల నుంచిరైతుల పంటలకు పెట్టుబడి నిమిత్తం రుణం పొందారు. వీరిలో బంగారుం తాకట్టుపెట్టి కూడా బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకున్న వారు కూడా ఉన్నారు. ఏది ఏమైన విధి విధానాలు పూర్తిస్థాయిలో వచ్చినప్పడే జిల్లాలో ఎంతమంది రైతులకు రుణమాఫీ అవుతుందని తెలుస్తోంది. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఏమైన రుణమాఫీ విషయంలో రాయితీ ఏమైన ఇచ్చి విధి విధానాల్లో ఏమైన సడలింపు చేస్తారన్నదే కూడా తెలియని పరిస్థితి కూడా నెలకొంది. ఏది ఏమైన జిల్లాలో వివిధ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్న రైతులందరికి ఒక్కొ కుటుంబానికి రూ.2లక్షల చొప్పున రైతు రుణమాఫీ చేస్తే దాని కంటే ఆనందం ఏం ఉంటుందని రైతాంగం అందిరకి రుణమాఫీ చేయాలని కూడా వివిధ రైతు సంఘాల నుంచి ప్రభుత్వాల నుంచి విజ్ఞప్తులు చేస్తోన్నారు.

దశాబ్దం తరువాత తెరుచుకున్న గార్లపాడు పాఠశాల

» గ్రామానికోబడి ఉండాలన్న ఆదేశాలతో పునఃప్రారంభం

బోనకల్, జూన్ 20: దశాబ్ద కాలం తరువాత బోనకల్ మండలం గార్లపాడు ప్రాథమిక పాఠశాల గురువారం తెరుచుకుంది. గత 2013-14 విద్యా సంవత్సరంలో విద్యార్థులు లేరన్న కారణంతో నాడు పాఠశాలను మూసివేశారు. గ్రామంలో ఉన్న విద్యార్థులు ప్రాథమిక విద్య కోసం దూర ప్రాంతంలోని ప్రైవేటు పాఠశాలలకు, కొందరు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న గోవిందాపురం పాఠశాలకు వెళ్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతి గ్రామంలో పాఠశాల కచ్చితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాటు గ్రామానికి చెందిన గంధం వంశీ గత నెల 20న గార్లపాడు బడి తెరిచేలా చూడాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలు ప్రారంభమైన నాటి నుంచి గ్రామంలో బడిని తెరిచేందుకు అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించారు. సీఆర్‌పీ షేక్ మహబూబ్ పాషా విద్యార్థులను బడిలో చేర్పించేందుకు గానూ పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, అధికారుల సమష్టి కృషితో ప్రస్తుతం ఏడుగురు పిల్లలు పాఠశాలలో చేరారు. జిల్లా సెక్టోరియల్ అధికారి రామకృష్ణ, ఎంపీడీవో ఎల్. రాజు, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నోడల్ అధికారి దామాల పుల్లయ్య, ఎంపీవో శాస్త్రీలు పాఠశాలను పునఃప్రారంభించారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగేలా ప్రతి ఒక్కరు కృషి చేయాల ని సూచించారు. పాఠశాలలో రెగ్యులర్‌గా విధులు నిర్వర్తించేందుకు గోవిందాపురం (ఎల్) పాఠశాలలో పని చేస్తున్న బందం వెంకటేశ్వర్లును డిప్యూటేషన్ వేశామని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎట్టకేలకు దశాబ్ద కాలంగా మూతపడిన పాఠశాల తిరిగి తెరుచుకున్నందుకు గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



పాఠశాలను పునఃప్రారంభిస్తున్న అధికారులు

ఆ ఐదూళ్లు వచ్చేనా!?

(5వ పేజీ తరువాయి)

గురి చేసిందనే విమర్శలున్నాయి. ఇష్టానుసారంగా నూతన ఇళ్ల నిర్మాణాలు గత నాలుగేళ్లలో నిర్మిస్తున్నా ఆ రాష్ట్రానికి చెందిన కీలక శాఖల అధికారులు స్పందించిన దాఖలాలు అంతంత మాత్రమేనని దేవస్థానం వర్గాలు పలుమార్లు వాపోయాయి. ఆక్రమణల పై దేవస్థానం అధికారులు పోలీసులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినా.. వాటిని బుట్టదాఖలా చేశారనే విమర్శలు సైతం లేకపోలేదు.

కాగా భద్రాచలం నుంచి పర్ణశాలకు నిత్యం వెళ్లే రామ భక్తులకు ఆంధ్రా తెలంగాణ సరిహద్దుల్లోని ఏపీకి చెందిన యటపాకలో రహదారి అధ్వానంగా ఉండటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల ఈ ప్రాంతంలో వెళ్తున్న సమయంలో సమస్యను గుర్తించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రహదారి మరమ్మతులు మీరు చేస్తారా లేదా మమ్మల్ని చేయమంటారా అంటూ ఆ రాష్ట్ర ఇంజనీరింగు ఉన్నతాధికారిని అడిగారు. చారిత్రక పరంగా, పరిపాలనపరంగా, సాంకేతికపరంగా ఐదు పంచాయతీలు భద్రాద్రిలో విలీనం చేయడం ఎంతో అవసరమనే భావన సర్వత్రా వ్యక్తమవుతోంది.

మీడియా స్వేచ్ఛను కాపాడుతాం..


» ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
» ముగిసిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర మహాసభలు

ఖమ్మం సాంస్కృతికం, జూన్ 20: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మీడియా భావప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగనివ్వబోమని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు తదితర సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర నూతన అధ్యక్షుడు విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన తృతీయ మహాసభల ముగింపు కార్యక్రమంలో భట్టి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మీడియా భావప్రకటనాస్వేచ్ఛకు తీవ్ర విఘాతం కలిగించారన్నారు. తమ సమస్యలను తెలియజేసేందుకు కూడా జర్నలిస్టులకు అవకాశం కల్పించలేదన్నారు. మీడియా భద్రతకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలన్న మీడియా అకాడమీ చైర్మన్ సూచనతో తాను ఏకీభవిస్తున్నానని భట్టి తెలిపారు. చట్టాన్ని తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. జర్నలిజంలో యాజమాన్యాల వైఖరి ఎలా ఉన్నా జర్నలిస్టులు ఉన్నత ఆలోచనలతో సమాజానికి మేలు చేసే వార్తలు రాయాలన్నారు.



●వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులు నిబద్ధతతో వ్యవహరించి ప్రజాహితం కోసం పాటుపడాలని కోరారు. జర్నలిస్టుల వృత్తి జీవితం కత్తిమీద సామే అయినా నీతినిజాయితీగా మెలిగితే అనుకున్న లక్ష్యాలను సాధించగలరన్నారు. మీడియా రంగంలో ఆధునిక సాంకేతికత వల్ల విప్లవాత్మక మార్పులొచ్చినా.. ఇంకా పత్రికలకు ఆదరణ ఏ మాత్రం తగ్గలేదన్నారు. పత్రికా యాజమాన్యాలు ఒత్తిడి చేసినా జర్నలిస్టులు నిఖార్సయిన కథనాలే అందించాలన్నారు. విశ్వసనీయతలో పత్రికల స్థానం చెక్కుచెదరలేదన్నారు. తన నలభైఏళ్ల రాజకీయ జీవితంలో జర్నలిస్టులు ఎంతో సహకరించారన్నారు.

●సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సమాచార కథనాలు, వార్తాంశాలతో పత్రికలు ప్రపంచానికి జ్ఞానం అందిస్తాయని అన్నారు. తాను విశాలాంధ్ర పత్రికలో జర్నలిస్టుగా సేవలందించానని, ఆ రోజుల్లో తన గురువులు రాఘవాచారి, శ్రీనివాసరెడ్డి అని తెలిపారు. జర్నలిస్టులకు కనీస వేతనాలు లేకపోవడంతో వారి అవసరాలను తీర్చుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సదుపాయం, తదితర సదుపాయాలు కల్పించాలన్నారు.



ఈ మహాసభల్లో ఐజేయూ నాయకులు దేవులపల్లి అమర్, వై.నరేందర్‌రెడ్డి, ఎంఏ.మాజిద్, కల్లూరి సత్యనారాయణ, ఆలపాటి సురేష్‌కుమార్, బల్వీందర్‌సింగ్ జమ్ము, ఎస్ఎన్ సిన్హా, టీయూడబ్ల్యూజే మాజీ అధ్యక్షుడు నగునూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన జర్నలిస్టు ప్రతినిదులు

ముగిసిన రాష్ట్ర మహాసభలు

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర తృతీయ మహాసభలు గురువారం ఖమ్మంలో ఘనంగా ముగిశాయి. నగరంలోని ఉషా కన్వెన్షన్‌లో బుధ, గురువారాల్లో మహాసభలు జరిగాయి.. సభలను బుధవారం నాడు రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర, జాతీయ నాయకులతో కలిసి ప్రారంభించారు. గురువారం సభల్లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవటంతోపాటు జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పలు తీర్మానాలను ప్రవేశపెట్టి ఆమోదించారు.

గుండాల యాదిలో.. అమ్మ పాట

» 20ఏళ్ల క్రితం గుండాలలోనే రచన » మిట్టపల్లి సురేందర్‌కు గుండాలలో ఆత్మీయ సన్మానం

గుండాల, జూన్ 20: "అమ్మపాడే.. జోలపాట.. అమృతానికన్న తీయనంట.. అమ్మపాడే.. లాలిపాటా.. తేనెలూరిపారే.. ఏరులంట" ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ పాటను వినని వారుండరు.. ఈ పాట వినగానే అందరూ అమ్మ జ్ఞాపకాలను నెమరువేసుకుంటారు. అలాంటి ఈ పాట 20ఏళ్ల క్రితం భద్రాద్రి జిల్లా గుండాలలోని కిన్నరసాని నది ఒడ్డున పుట్టింది. ఆ పాట రచయిత మిట్టపల్లి సురేందర్ స్వయంగా గుండాలకు వచ్చి ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుడు, జానపద, సినీగేయ రచయిత, గాయకుడు మిట్టపల్లి సురేందర్‌కు గురువారం గుండాలవాసీ ఎస్ఐ గడ్డం సతీష్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20ఏళ్ల క్రితం ఉమ్మడి గుండాల మండలంలో తిరిగిన గ్రామాలు, రాసిన పాటలను, తన అనుభవాలను స్థానిక ప్రజలతో పంచుకున్నారు. ఇరవై ఏళ్ల క్రితం గుండాలతో చాలా అనుబంధం ఉందని, ఈ క్రమంలోనే ఇక్కడి వాతావరణం తనను అమ్మపాట, అడవిపాట పాడేందుకు ప్రోత్సహించాయని గుర్తు చేశారు. అనంతోగు, మర్కోడు పరిసర గిరిజన గ్రామాల్లో విషజ్వరాలపై అవగాహన కార్యక్రమం సమయంలో రెండు నెలలపాటు గ్రామాల్లోనే తిరినట్లు తెలిపారు. కిన్నరసాని అవతలి ఒడ్డు, ఇవతలి ఒడ్డు గ్రామాల్లో కలియతిరుగుతూ ప్రతీఇంట్లో బసచేసి బువ్వతిన్న రోజులు గుర్తుచేశారు. అనంతోగు గ్రామంలో రాజు అనే వ్యక్తి ఇంట్లో బస చేసిన సమయంలో కిన్నెరసాని ఒడ్డున వెన్నెలకాసే రాత్రి పచ్చని పైరుల మధ్య ఉండగా అమ్మ గుర్తుకు వచ్చి అమ్మ పాట రాసినట్లు తెలిపారు. ఆ పాటను ఇటీవలే ముంబైకి చెందిన గాయనితో పాడించి యూట్యూబ్‌లో రిలీజ్ చేసినట్లు తెలిపారు. అంతేగాకుండా గుండాల నుంచి తిరిగివెళ్లే క్రమంలో పండువెన్నెల పల్లె నిండరాలుతుంటే.. మనస్సు నిండి పొంగుతున్నది.. పల్లె తల్లిని వీడిరానంటది.. అనే పాట కూడా రాసినట్లు తెలిపారు. అమ్మప్రేమపై గుండాలలో పాట రాసిన తనను ఒక్కసారి గుండాలకు రావాలని ఎస్ఐ గడ్డం సతీష్ కోరవడంతో వెంటనే వచ్చినట్లు తెలిపారు. పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి చిన్నపిల్లలతో పాటు వందల సంఖ్యలో గ్రామస్థులు, అభిమానులు హాజరయ్యారు.



మిట్టపల్లి సురెందర్‌ను సన్మానిస్తున్న గ్రామస్థులు

ఫటాఫట్... ధనాధన్...

» చింతకాని మండలంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

చింతకాని, జూన్ 20: మండల, గ్రామస్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. చింతకాని మండల కేంద్రంలోని రెవెన్యూ, ప్రాథమిక ఆరోగ్య, అంగన్‌వాడీ కేంద్రాలను గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెవెన్యూ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి సిబ్బందితో పలు విషయాలను చర్చించారు. లచ్చగూడెంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ పాఠశాల నిర్మాణ స్థలాన్ని గూగుల్ మ్యాప్‌లో పరిశీలించారు. రిజిస్ట్రేషన్ స్లాట్‌ల వివరాలు, మండలంలో భూమి విలువలు, జాతీయ రహదారుల నిర్మాణాలపై ఆరా తీశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకుని వైద్య సిబ్బందితో సీజనల్ వ్యాధుల నివారణ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలపై చర్చించారు. పంచాయతీ, వైద్య, ఆరోగ్య శాఖలు గ్రామాల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోగులతో మాట్లాడి సమస్యలేమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.

చింతకాని గ్రామానికి చెందిన కోళ్ల సైదమ్మ అనే మహిళ కల్యాణలక్ష్మి దరఖాస్తుపై గెజిటెడ్ సంతకం కొరకు పీహెచ్‌సీకి రావడంతో విషయం తెలుసుకున్న కలెక్టర్ ఆమె వద్ద ఉన్న దరఖాస్తుపై ఆయనే స్వయంగా గెజిటెడ్ సంతకం చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో విద్యాబోధన, పౌష్టికాహారం పంపిణీ తదితర విషయాలను పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయాల తనిఖీకి వచ్చినపుడు తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో రామయ్య సెలవులో ఉండటం గమనార్హం. కార్యక్రమంలో ఎంపీవో మల్లెల రవీంద్రప్రసాద్, డీటీ వీరభద్రంనాయక్, వైద్యాధికారి అల్తాఫ్, రెవెన్యూ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



దరఖాస్తుపై గెజిటెడ్ సంతకం చేస్తున్న కలెక్టర్

జర్నలిస్టులకు స్థలం కేటాయిస్తాం

» టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) నాయకులతో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 20: ఖమ్మంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం త్వరలో స్థలాన్ని కేటాయించి.. వారం రోజుల్లోగా సమస్యను పరిష్కరిస్తానని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. ఖమ్మంలోని కలెక్టరేట్‌లో తన ఛాంబర్ లో గురువారం కలెక్టర్‌ను టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) ప్రతినిధి బృందానికి ఇళ్ల స్థలాలు ఇస్తామని ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఇళ్ల స్థలాల విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా ఈసమస్యను వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. ఆర్డీవో, తహసీల్దార్, సర్వేయర్ లతో చర్చిస్తున్నట్లు ఏకకాలంలో జర్నలిస్టులకు భూమి కేటాయిస్తామని తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రారవి, ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, జి.ప్రశాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బి రాఘవ, అమరవరపు కోటేశ్వరరావు, ముత్యాల కోటేశ్వరరావు, టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజనీకాంత్, ఎలమందల జగదీష్ పాల్గొన్నారు.



కలెక్టర్‌తో మాట్లాడుతున్న టీజేఎఫ్ నాయకులు

ఈజీఎస్‌ను గ్రామీణ ప్రజలు వినియోగించుకోవాలి: డీఆర్‌డీఏ ఏపీడీ

వైరా, జూన్ 20: కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం డీఆర్‌డీఏ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శిరీష సూచించారు. వైరా మండలంలో గత ఆర్థిక సంవత్సరంలో రూ.నాలుగు కోట్లతో చేపట్టిన ఉపాధి హామీ పనులపై గురువారం వైరాలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని 22గ్రామపంచాయతీల్లో జరిగిన ఈజీఎస్ పనులను పంచాయతీలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన పనుల్లోని అవకతవకలపై శిరీష అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది సిబ్బందికి స్వల్ప మొత్తంలో జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా శిరీష మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం చేపట్టిన గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనులు కల్పించామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు, వైకుంఠధా మాలు, సీసీ రోడ్లు నిర్మించామని వివరించారు. భవిష్యత్ లో కూడా ఈజీఎస్ పనులను సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. మొక్కుబడి గా ఈ సామాజిక తనిఖీ ప్రజావేదిక ముగిసింది. ఎంపీడీవో సరస్వతీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.



సామాజిక తనిఖీలో సిబ్బందిని ప్రశ్నిస్తున్న శిరీష

గ్రామీణ లింకు రోడ్ల అభివృద్ధికి కృషి

● డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

చింతకాని, జూన్ 20: చింతకాని మండలంలో గ్రామీణ లింకు రోడ్లన్నీ బీటీ రోడ్లగా మారుస్తానని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగులవంచ, సీతంపేట, తిమ్మినేనిపాలెం గ్రామాల్లో ఆయన పర్యటించి సుమారు రూ 21.25 కోట్లతో నిర్మించనున్న పీఆర్ రోడ్లకు శంకుస్థాపన చేశాసి మాట్లాడారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎండీ ముజామ్మిల్ ఖాన్, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ సురేందర్, పంచాయతీరాజ్ ఎస్‌ఈ చంద్రమౌళీ, ఈఈ వెంకట్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ నరసింహరావు, ఐబీ డీఈ రాంప్రసాద్, అంబటి వెంకటేశ్వర్లు, మడిపల్లి భాస్కర్, కన్నెబోయిన గోపి, కొప్పుల గోవిందరావు, బందెల నాగార్జున, కంబం వీరభద్రం, ఆళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వానాకాలం... వరదల 'కలవరం'



చర్లలో గతంలో వచ్చిన వరదలకు సర్వం కోల్పోయిన ఓ కుటుంబం

» భయాందోళనలో గోదావరి ప్రాంత వాసులు » 2022లో వచ్చిన వరదలు తలుచుకొని ఆవేదన

» ఈ ఏడాది అదే పరిస్థితి ఉంటుందనే అనుమానం » వ్యవసాయం చేసేందుకు వెనుకంజ

చర్ల, జూన్ 20: చర్ల మండలం జులై 2022 సంవత్సరంలో వచ్చిన గోదావరి వరదలకు కకావికలమైంది. ఊర్లకు ఊర్లు మునిగిపోయి, ఇండ్లు దెబ్బతిన్నాయి. పంటలు, పశువులు చనిపోయి, వస్తువులు కొట్టుకుపోయాయి. అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. నాడు గోదావరి మిగిల్చిన నష్టాన్ని నేటికీ మండల వాసు లు పూడ్చుకోలేకపోతున్నారు. కాగా జూలై నెల వస్తుండంతో చర్ల మండలంలోని గోదావరి ముంపు వాసుల్లో కలవరం మొదలైంది. అడపాదడపా వర్షాలు కురుస్తుండడంతో మళ్లీ గత ఏడాది వచ్చిన విధంగా వరదలు వస్తాయన్న భయం వారిలో పట్టుకుంది. వరి సాగు చేసేందుకు చాలా మంది రైతులు ముందుకు రావడం లేదు. మిర్చి సాగు దారులు గోదావరి తీరంలోని గ్రామాల్లో కాకుండా ఇతర చోట్ల నారు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మరి కొద్ది రోజుల్లో పనులు ప్రారంభం కానున్నాయి.

కలవర పెడుతున్న వరదలు

గత రెండేళ్ల క్రితం వచ్చిన వరదలకు చర్ల మండలంలోని సుమారు 18 గ్రామాలు నీట మునిగాయి, 2,200 ఇల్లు పాక్షికంగా, పూర్తిగా దెబ్బతిన్నాయి. 4వేల విస్తీర్ణంలోని పొలాలు దెబ్బతిన్నాయి. మేకలు, కోళ్లు, ఆవులు వేలల్లో మృతి చెందాయి. నేడు తేలిక పాటి వర్షాలు పడుతున్నా వరదలు వస్తాయనే ఆందోళనను మండల వాసులు వ్యక్తం చేస్తున్నారు. కాగా గోదావరి ఎగువ ప్రాంతాల్లో సమ్మక్క బ్యారేజ్, దేవాదుల, కాళేశ్వరం ప్రాజెక్టులు నిర్మించడం, అక్కడ నీటి సామర్థ్యం పెరిగితే ఒకే సారి నీటిని వదులు తుండడం, సీతమ్మసాగర్ ప్రాజెక్టు కోసం భారీ కరకట్టలు నిర్మిస్తుడడంతో వరదలు వస్తాయనే భయాన్ని స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. అలాగే పోలవరం ప్రాజెక్టు వలన వరద నీరు గ్రామాల్లోకి వస్తుందనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

గోదారి తీర ప్రాంత రైతులు ముంపు ప్రాంతాల్లో వ్యవసాయం చేసేందుకు ఆశక్తి చూపడం లేదు. వరి, మిర్చి సాగు చేస్తే అకస్మాత్తుగా వచ్చే వరదలకు పంటలు దెబ్బతింటాయని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది వచ్చిన వరదలకు పంటలు కొట్టుకుపోయి, పొలాల్లో ఇసుక మేటలు వేశాయి. ఈ ఏడాది కూడా అదే పరిస్థితి వస్తే తీవంగా నష్ట పోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మిర్చి రైతులు వేలల్లో కొనుగోలు చేసిన విత్తనాలను ముంపు గ్రామాల్లో కాకుండా మండలానికి దూరంగా, వరద చేరని ప్రాంతాల్లో నార్లు పోసేందుకు సిద్ధమవుతున్నారు.

వరదలకు సుమారు 2,200 కుటుంబాలు నష్టపోయినట్లు లెక్కలు చెబుతున్నాయి. వీరిలో ఇప్పటి వరకు కొన్ని కుటుంబాలకు ప్రభుత్వం అందజేసిన రూ. 10 వేల నష్ట పరిహారం అందలేదు. కొంత మంది అధికారుల చేతి వాటం కారణంగా అనర్హులకు డబ్బులు ముట్టాయనే ఆరోపణలు ఉన్నాయి. పేదలు ఇల్లు కూలిపోయిన, ప్రభుత్వ సాయం కూడా అందక నానా ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వ సాయం మండలంలో పరిమానంగా మారింది.

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసిన టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు

ఖమ్మం కలెక్టరేట్, జూన్ 20: ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముజమ్మిల్ ఖాన్‌ను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, కలెక్టరేట్ ఉద్యోగులు గురువారం కలిశారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాసరావు, టీజీవోస్ ఖమ్మం జిల్లా అధ్య క్ష, కార్యదర్శులు కస్తాల సత్యనారాయణ, మోదుగు వేలాద్రి, టీఎన్జీవోస్ నాయకులు కొనిదెన శ్రీనివాస్, గుంటుపల్లి శ్రీనివాస్ శ్రీధర్ సింగ్, దుర్గాప్రసాద్, జడ్.ఎస్ జైపాల్, విజయ్, ఆయుష్ ప్రకాష్, పెద్దినేని రాధాకృష్ణ, రాంబాబు, బాలకృష్ణ, వేణు గోపాల్, తాళ్లూరి శ్రీకాంత్, కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు.



కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌కు పుష్పగుచ్ఛాన్ని ఇస్తున్న టీజీవో రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు

గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు

● తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్

వైరా, జూన్ 20: కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీల అమలు కోసం ఉద్యమాలు నిర్వహిస్తామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీరామ్‌నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రకటించారు. వైరాలో రెండురోజులపాటు జరుగనున్న గిరిజన సంఘం రాష్ట్ర స్థాయి ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులు గురువారం వైరాలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బాణోతు బాలాజీ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. అనంతరం జరిగిన సమావేశంలో శ్రీరామ్‌నాయక్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో అనుసరించిన గిరిజన వ్యతిరేక విధానాల వలన లోక్‌సభ ఎన్నికల్లో ఆపార్టీకి గిరిజనులు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు. మైదాన ప్రాంత జిల్లాల్లో ఐటీడీఏలను ఏర్పాటు చేయాలని ట్రైకార్ సంస్థను మూడు కార్పొరేషన్లుగా విభజిస్తూ తీసుకున్న నిర్ణయం ప్రకారం విధివిధానాలను రూపొందించి గిరిజన నిరుద్యోగులు చేసుకున్న దరఖాస్తులకు 90శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంతకు ముందు గిరిజన సంఘం జెండాను సీనియర్ నాయకుడు గుగులోతు పంతునాయక్ ఆవిష్కరించారు. గుగులోతు ధర్మానాయక్, భూక్యా జగ్యానాయక్ మృతి కి సంతాపం తెలిపారు. ఈ తరగతుల్లో బాణోతు బస్సీలాల్, భూక్యా జ్యోతి, భూక్యా కృష్ణనాయక్, వాంకుడోతు అమర్‌సింగ్, షణ్ముఖ్, బాణోతు వెంకన్న, మాలోతు కిషన్, గుగులోతు పంతునాయక్, భూక్యా శ్రీనివాస్‌నాయక్, విజయ, కృష్ణ, బాణోతు మధు, హరిచంద్, ఈశ్వర్, అజ్మీరా శోభన్‌నాయక్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న గిరిజన సంఘం నాయకులు

అక్రమ రవాణాను నియంత్రించాలి

● పోలీస్ కమిషనర్ సునీల్‌దత్

ఎర్రుపాలెం జూన్ 20: సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమ రవాణాను నియంత్రించేందుకు రాత్రి సమయంలో గస్తీ, పోలీస్ పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈ సందర్భంగా స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, పరిసరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న సీపీ సునీల్‌దత్

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

● డీఎల్పీవో సుధీర్‌కుమార్



ఏడూళ్లబయ్యారం ప్రధాన సెంటర్‌లో డ్రైనేజీలను పరిశీలిస్తున్న డీఎల్పీవో సుధీర్‌కుమార్

పినపాక, జూన్ 20: అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని జిల్లా పంచాయతీ శాఖాధికారి సుధీర్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని గ్రామాలను ఎంపీవో వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. తొలుత అవినీతి జరిగినట్లు ఆరోపణలు, ఫిర్యాదులు వచ్చిన జానంపేట గ్రామపంచాయతీలో సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పెద్ద సంఖ్యలో చేరుకుని, డీఎల్పీవోకు అవినీతి జరిగిన పలు విషయాలపై ఏకరువు పెట్టారు. గ్రామస్థులు చెప్పిన సమాచారాన్ని రికార్డు చేశారు. గతంలో ఇక్కడ పని చేసిన కార్యదర్శి శ్రీనివాసరావును పిలిపించి, నిధుల వినియోగం, ఖర్చులు, అవకతవకలపై ప్రశించి, సమాచారం రాబట్టారు. జానంపేటలో ప్రధాన రహదారి పై అక్రమిత దుకాణాలను తొలగించాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులను అడ్డుకునే వారు ఎంతటి వారైన ఉపేక్షించొద్దని, ముందుగా నోటీసులు ఇచ్చి పనులు చేపట్టాలన్నారు. అనంతరం పినపాకలో జరుగుతున్న మిషన్ భగీరథ నల్లా సర్వేను పరిశీలించారు. ఏడూళ్లబయ్యారం ప్రధాన సెంటర్‌లో కొంత భాగమే డ్రైనేజీ పూడికలు తీసి, కొంత భాగం తీయక పోవడంతో మురుగునీరు, వాన నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నట్లు అక్కడి స్థానికులు ఫిర్యాదు చేయడంతో, తక్షణమే పనులు ప్రారంభించి డ్రైనేజీ పూడికతీత పనులు ప్రారంభించాలని కార్యదర్శిని ఆదేశించారు. మేజర్ గ్రామపంచాయతీల్లో జరిగిన అవినీతిపై పారదర్శకంగా, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని సీపీఎం మండల కన్వీనర్ నిమ్మల వెంకన్న డీఎల్పీవోను కోరారు. కార్యక్రమంలో కార్యదర్శులు నాగిని, జయపాల్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ జితేష్‌విపాటిల్‌ను కలిసిన జడ్పీ చైర్మన్ కంచర్ల

చుంచుపల్లి, జూన్20: నూతనంగా భద్రాద్రి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జితేష్‌విపాటిల్‌ను జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు ఐడీవోసీలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా శాలువతో సన్మానించి పూల బుకేను అందించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై తక్షణమే స్పందించి, సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.



జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్‌ను సన్మానిస్తున్న జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు

యోగాతో అహ్లాదం, ఆరోగ్యం

» నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం

కల్లూరు, జూన్ 20: పూర్వ కాలంలో మహర్షులు యోగా, ధ్యానంను ఆచరిస్తూ తమ శరీరాన్ని ఆర్యోగంగా, అహ్లాదంగా ఉంచుకునే వారు. నాటి సంప్రాదాయమే నేటి ఆధునిక యుగంలో సగటు మనిషి యోగా, ధ్యానం ఒక దివ్య ఔషధంగా అచరిస్తున్నాడు. ఆశక్తి గల సగటు మనిషి యోగా, ధ్యానంతో తన మనస్సును, శరీరాన్ని ఆరోగ్యవంతగా ఉంచుతూ ఆనందం పొందుతున్నాడు. శుక్రవారం అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా యోగాపై

మనస్సు, శరీరం రెండు కలిపి చేసేదే యోగా అంటారు. యోగ చేయడం వలన శరీరంలోని అన్ని అవయవ భాగాల్లో కదిలిక వస్తుంది. రక్త ప్రసరణ జరుగుతుంది. ఎంత బరువు ఉన్నా, నడవ లేని స్థితిలో ఉన్న వారు వయస్సుతో సంబంధం లేకుండా కూర్చోని యోగా చేసుకోవచ్చు. నేటి ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి లోనవుతూ ప్రశాంతతను కోల్పోతున్నాడు. అనుకోని విధంగా అనేక వ్యాధులకు గురవుతున్నాడు. ఇలా సగటు మనిషి మనస్సు ప్రశాంతతను పోందేందుకు, శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే యోగా తప్పని సరి. శరీరంలోని ఏ భాగంలో మనకు అవసరం ఉందో ఆ భాగానికే ఆసనాలు వేయ వచ్చు. ఒక్కోక్క ఆసనంతో ఒక్కోక్క ఉపయోగం ఉంటుంది. ప్రతి నిత్యం యోగాసనాలు చేయడంతో తమ ఆరోగ్యాన్ని అదుపులో ఉంచుకోవచ్చు. శరీరం ఆరోగ్య వంతంగా ఉండటమే కాకుండా ఉల్లాసంగా, మనస్సు చురుకుగా పనిచేస్తుంది. గత పదేళ్ల కిత్రం నుంచి యోగా, ధ్యానంపై ప్రాముఖ్యతను తెలియ పరస్తూ కేంద్రంలో ప్రధాని మోదీ ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకోవెళ్లడమే కాకుండా, ప్రోత్సాహిస్తున్నారని చెప్పవచ్చు.



కల్లూరు కాకతీయ షుగర్స్ ప్రాంగణంలో ఆసనాలు వేస్తున్న దృశ్యం

ఇలా యోగాలో అశ్వ సంచలన ఆసనం, వజ్రా ఆసనం, వృక్షాసనం, మత్స్యసనం, నౌకాసనం, ధనరు ఆసనం, అర్ధమత్స్యసనం తదిరర ఆసనాలు చేస్తుంటారు. కల్లూరులోని కాకతీయ షుగర్ ఫ్యాక్టరీలో 2016 సంవత్సరం నుంచి స్థానికంగా ప్లాంట్ ఇంజనీర్ కొడాలి రఘునాథబాబు దంపతులు గురువు పాత్ర వహిస్తూ పలువురికి యోగా ఆసనాలు చేయిస్తున్నారు. ఈ ఫ్యాక్టరీ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఒక ప్రాంగణాన్ని కేటాయించి సాముహికంగా మహిళలకు, పురుషలకు వయస్సుతో సంబంధం లేకుండా పలువురికి ఆసనాలపై ప్రతి రోజు ఉదయం సాధన చేయూస్తూ తమ మనస్సులకు అహ్లాదం, ప్రశాంతతను ఆరోగ్యంగా ఉంచేలా సామాజిక సేవలందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారని చెప్పవచ్చు.

నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు కృషి

» టీఎస్ ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ బీకాం సింగ్

జూలూరుపాడు, జూన్ 20: ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించే విధంగా ప్రభుత్వం, ట్రాన్స్‌కో శాఖ కృషి చేస్తుందని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ భద్రాద్రి జిల్లా ఎస్‌ఈ బీకాం సింగ్ అన్నారు. గురువారం జూలూరుపాడులోని సబ్‌స్టేషన్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సిబ్బంది నుంచి వివరాలను అడిగి తెలుసుకొని పలు సూచనలు చేశారు. పెండింగ్ బకాయిలను త్వరితగతిన వసూళ్లు చేయాలని సూచించారు. లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని, వినియోగదారులకు అసౌకర్యం కలిగించవద్దని తెలిపారు. జిల్లాలో ఏ ప్రాంతంలో కూడా విద్యుత్ కోతలు విధించడం లేదని, గాలి దుమారంతో విద్యుత్తు సరఫరాలో అవాంతరాలు తలెత్తుతున్నాయని, ఆ సమస్య తలెత్త కుండా చర్యలు చేపడుతున్నామన్నారు. మండలంలో రూ.60 లక్షల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని 10 రోజుల్లో వాటిని వసూళ్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఈ నందయ్య, ఏడీఈ యాసిన్, మండల ఏఈ సతీష్, సబ్ ఇంజనీర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టీఎస్ ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ బీకాం సింగ్

పండితాపురం సంత వేలం రద్దు

కామేపల్లి, జూన్ 20: కామేపల్లి మండలం పండితాపురంలోని శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత ప్రభుత్వ మద్దతు ధర లభించకపోవడంతో మరోసారి సంత పాటను రద్దు చేశారు. పార్లమెంట్ ఎన్నికల ముందు పాట నిర్వహించారు. ఆరోజు గుత్తేదారులు పాట పాడడానికి విముఖత చూపడంతో పాటను రద్దు చేశారు. ఎన్నికల కోడ్ ఉన్నందున వేలంపాట నిర్వహించలేదు. ప్రభుత్వ అధికారులే సంత నిర్వహణ బాధ్యత చేపట్టారు. గురువారం మరోసారి బహిరంగ వేలం నిర్వహించారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.1,84,70646 ప్రకటించారు. వీరన్న, శంకర్ పాటలో పాల్గొని రూ.కోటి 30లక్షలు వరకు మాత్రమే పాడారు.

దీంతో మద్దతు ధర రాకపోవడంతో అధికారులు పాటను రద్దు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరో రోజు పాట నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. ఈ వేలంపాటలో డీఎల్పీవో ఆదిలక్ష్మి, ఎంపీడీవో రవీందర్, ఎంపీవోలు జీవి సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ దనియాకుల హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శులు నెహ్రూ, అనిల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమాఖ్య నిధులు రికవరీ

ఎర్రుపాలెం జూన్ 20: గ్రామ సమాఖ్య నిధులు కాజేసిన గ్రామ దీపిక నుంచి రికవరీ చేసిన సంఘటన మండలంలోని వెంకటాపురం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... ఇటీవల గ్రామంలోని శ్రీకృష్ణ గ్రామ సమాఖ్యకు చెందిన గ్రామ దీపిక భర్త కుంపటి కన్నయ్య సమాఖ్య సభ్యుల, సమాఖ్య సీసీ సంతకాలు ఫోర్జరీ చేసి తప్పుడు తీర్మానాలతో సుమారు రూ.30లక్షల నిధులు కాజేశాడని జమలాపురం యూనియన్ బ్యాంక్ దగ్గర సమాఖ్య సభ్యులు ఆందోళనకు దిగారు. బ్యాంక్ మేనేజర్ శ్రీనాథ్, స్త్రీనిధి ఏపీఎం వెంకటేశ్వరరావు జోక్యం చేసుకొని సభ్యులు ఆందోళన చెందాల్సిన పనిలేదని, నెల రోజులలో సమాఖ్య ఖాతాలో వడ్డీతో కలిపి జమ చేయిస్తామని బ్యాంక్ మేనేజర్ హామీతో సభ్యులు ఆందోళన విరమించారు.

కాగా వారం రోజుల్లోనే దాదాపుగా 60శాతం నగదు రికవరీ కావడంతో సభ్యులు ఊపిరిపీల్చుకున్నారు. సమాఖ్య ఖాతాల నుంచి విత్‌డ్రా చేసిన మొత్తం సొమ్ములో సింహభాగం గ్రామపెద్దల సమక్షంలో మరల ఖాతాలలో జమ అయ్యిందని మేనేజర్ శ్రీనాథ్ తెలిపారు. గ్రామ దీపికకు ఖాతాలలో నగదు చెల్లింపునకు నెల రోజుల సమయం ఇచ్చామని, మిగిలిన నగదును త్వరలోనే జమ చేయిస్తామని తెలిపారు. సొమ్ముతో పరారైన వ్యక్తి నుంచి నగదు స్వాధీనం పట్ల సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. బ్యాంక్ మేనేజర్, ఏపీఎం చొరవతీసుకోవడం వల్లనే నగదు రికవరీ సాధ్యమైందని వారు తెలియజేశారు.

దొంగనోట్ల ముఠా అరెస్ట్

» గతంలో 7.5 లక్షలకు టోకరా

» ముగ్గురి అరెస్ట్, ఒకరు పరారీ

» రూ. 4 లక్షల రికవరీ

» వివరాలు వెల్లడించిన సీఐ వెంకటేశ్వర్లు

సుజాతనగర్, జూన్ 20 : దొంగనోట్ల ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ రాయల వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. గత ఏడాది జూలై నెలలో ఫిర్యాదు దారుడు బానోత్ శ్రీను అనే వ్యక్తికి పరిచయమైన సత్తుపల్లికి చెందిన బెజవాడ సురేష్(ఏ1), అదే గ్రామానికి చెందిన పెద్దగుండ్ల వంశీ కృష్ణ (ఏ2), రామకృష్ణనగర్, కాకినాడకు చెందిన సింగంశెట్టి సత్యఫణికుమార్ అలియాస్ రాజా, అలియాస్ రెడ్డి (ఏ3), రాకేష్ (ఏ4)లు రూ. 1లక్షకు 3 లక్షల నకిలీ నోట్లు ఇస్తామని నమ్మబలికారు. కాగా అతడి వద్ద నుంచి రూ.7.5 లక్షల తీసుకుని, వాటికి పిల్లలు ఆడుకునే రూ. 500 నోట్ల కట్టలని చెప్పి రూ.15 లక్షల నోట్లు ఇవ్వడంతో మోసపోయానని గ్రహించి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్‌ఐ తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కాగా స్థానిక ఎస్‌ఐ జుబేదాబేగం నాయకులగూడెం గ్రామంలో నకిలీనోట్ల ముఠాను అరెస్ట్ చేయగా (ఏ4) తప్పించుకోగా, ఏ1, ఏ2, ఏ3లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.4 లక్షలతో పాటు 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని వారిని కోర్టులో హాజపరిచినట్లు తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న సీఐ రాయల వెంకటేశ్వర్లు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పినపాక, జూన్ 20: ద్వి చక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని ఐలాపురం వద్ద చోటు చేసుకుంది. మండల పరిధిలోని కిష్టాపురం పంచాయతి పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన మద్దెల సదీన్ (23) బుధవారం అర్ధరాత్రి మణుగూరు నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా, ఐలాపురం వద్ద రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి మద్దెల వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏడూళ్లబయ్యారం ఎస్‌ఐ వెంకటప్పయ్య తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో కేటీపీఎస్ కార్మికుడి ..

పాల్వంచ, జూన్ 20: అనుమానాస్పద స్థితిలో కేటీపీఎస్ కార్మికుడు మృతి చెందిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. కేటీపీఎస్ కాంప్లెక్స్ ఇంటర్మీడియేట్ కాలనీలో నివాసముంటున్న బానోతు బీమ్‌జీ(42) కేటీపీఎస్ కర్మాగారంలో ఆఫీస్ సబార్డినేట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం ఉదయం అతని కుమారుడు సబ్బు తన పెదనాన్న రామ్‌జీకి ఫోన్ చేసి తన తండ్రి భీమ్‌జీ మంచంలో పడుకుని లేవడం లేదని వెంటనే రావాలని కోరాడు. దీంతో అక్కడికి చేరుకున్న అతడు మంచంపై అచేతనంగా పడి ఉన్న భీమ్‌జీని వెంటనే కేటీపీఎస్ ఆసుపత్రికి తరలించారు. అతడిని పరీక్షించిన వైద్యులు మృతి చెందాడని నిర్ధారించారు. కాగా మృతుడి మెడపై ఉరి బిగించిన ఆనవాళ్లు స్పష్టంగా ఉండటంతో రామ్‌జీ తన సోదరుని మరణంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్‌ఐ బానాల రాము తెలిపారు.

విద్యుదాఘాతంతో రెండు పాడి గేదెలు...

ఆళ్లపల్లి, జూన్ 20: మండల పరిధిలోని అనంతోగు పంచాయతీ, తిర్లాపురం గ్రామానికి చెందిన పడిగ సుశీల, పూసం పద్మ అనే గిరిజన మహిళా రైతులకు చెందిన రెండు పాడిగేదెలు విద్యుదాఘాతంతో బుధవారం రాత్రి మృతి చెందాయి. మృతి చెందిన గేదెలను విద్యుత్ అధికారులు, వెటర్నరి సిబ్బంది పరిశీలించి పంచనామా నిర్వహించారు.

చోరీకి పాల్పడిన నలుగురు యువకులు అరెస్ట్

ఖమ్మం క్రైం, జూన్ 20: చోరీకి పాల్పడిన నలుగురు యువకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జూలూరుపాడు మండలం రాంపురం తండాకు చెందిన వాంగ్యోత్ కిషోర్ తన కుమార్తె నగరంలో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, మంగళవారం రాత్రి ఖమ్మం వచ్చాడు. ఆసుపత్రిలో భార్య ఉండటంతో పాత బస్‌స్టాండ్‌లో నిద్రించేందుకు వెళ్లాడు. అక్కడ నగరానికి చెందిన హరీష్, హుస్సేన్, రెహమాన్, నవాబ్ అనే వారు వచ్చి అతడిని బెదిరించి సెల్‌ఫోన్, రూ.10వేల నగదును తీసుకొని వెళ్లిపోయారు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు విచారణ చేపట్టి నిందితులను గుర్తించి వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

మద్యం మత్తులో కానిస్టేబుల్‌పై దాడి

ఖమ్మం క్రైం జూన్ 20: మద్యం మత్తులో విధుల్లో ఉన్న బ్లూ కోల్ట్ కానిస్టేబుల్‌పై కొందరు దాడి చేసిన సంఘటన బుధవారం రాత్రి ఖమ్మం నగరంలో జరిగింది. నగరంలోని త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాల్వోడ్డు ప్రాంతంలో ఉన్న ఓ వైన్ షాప్‌లో కూసుమంచి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి అతని స్నేహితులతో కలిసి ఆటోలో వచ్చి మద్యం సేవిస్తున్నారు. మద్యం సేవించిన అనంతరం ఆటో దగ్గరకు వెళ్లగా ఆటోలో ఉన్న పలు డాక్యుమెంట్లు మిస్ అయ్యాయని వైన్ షాప్ సిబ్బందితో ఘర్షణకు దిగారు. దీంతో వైన్ షాప్ సిబ్బంది త్రీటౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బ్లూ కోల్ట్ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ ప్రసాద్ సంఘటన స్థలం వద్దకు వచ్చి గొడవను ఆపే ప్రయత్నం చేస్తుండగా, మద్యం సేవించి ఉన్న వ్యక్తితో పాటు అతను స్నేహితులు అందరూ చూస్తుండగానే కానిస్టేబుల్ ప్రసాద్‌ను కింద పడేసి కొట్టారు. అనంతరం పెట్రోకార్ సిబ్బంది సంఘటన వద్దకు చేరుకొని కానిస్టేబుల్‌పై దాడిచేసిన వారిని స్టేషన్‌కు తరలించారు. కాగా ఈ ఘటనపై పోలీసులు మాత్రం ఎలాంటి కేసు నమోదు చేయలేదని తెలిసింది. సిబ్బందిపై ఇలా దాడులకు పాల్పడుతుంటే అధికారులు కనీసం చర్యలు తీసుకోకపోవడం సిబ్బంది ఆత్మస్థైర్యం కోల్పోతున్నామని పలువురు అంటున్నారు.

భద్రాద్రి జిల్లా ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా భాస్కర్‌నాయక్


కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్, జూన్20: భద్రాద్రి జిల్లా ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా డాక్టర్ ఎల్.భాస్కర్‌నాయక్ బాధ్యతలు స్వీకరించారు. గురువారం డీఎంహెచ్‌వోగా కొనసాగుతున్న డాక్టర్ జేవీఎల్.శిరీష సెలవులపై వెళ్లడంతో ఐడీవోసీ లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆయన ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న భాస్కర్‌నాయక్

బాధ్యతలు స్వీకరించిన అనంతరం నూతన ఇన్ చార్జి డీఎంహెచ్‌వోకు పారా మెడికల్ అధికారులు, సిబ్బంది అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్ మాట్లాడుతూ ప్రతి వైద్యాధికారి, సిబ్బంది క్రమ శిక్షణ, సమయ పాలన పాటించాలన్నారు. సిబ్బంది ఎటువంటి సమస్య ఉన్న నేరుగా వచ్చి తెలియజేయాలని సూచించారు.

గతంలో డీఎంహెచ్‌వోగా పని చేసిన అనుభవం తనకు ఉందని గుర్తు చేశారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను భద్రాద్రి జిల్లాలో పూర్తి స్థాయిలో అమలు చేస్తూ, రాష్ట్ర స్థాయిలో భద్రాద్రి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపిందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికి వైద్యాన్ని సక్రమంగా అందిస్తామని పేర్కొన్నారు.



సాయి మందిర నిర్మాణానికి రూ.లక్ష విరాళం

పెనుబల్లి, జూన్20: మండలంలోని ఎడ్లబంజర్‌లో నిర్మిస్తున్న సాయి సేవాశ్రమ మందిర నిర్మాణానికి అదేగ్రామానికి చెందిన తోట వెంకట రామారావు, తోట కిరణ్ రూ.లక్ష నగదును గురువారం మందిర నిర్వాహకులకు అందజేశారు. ఎడ్లబంజర్ గ్రామానికి చెందిన తోట గోపయ్య, భాగ్యమ్మ వారి కుమారుడు వెంకయ్య జ్ఞాపకార్థం విరాళాన్ని ఆలయ నిర్వాహకులు జిల్లేళ్ల ప్రసాద్, సీతారత్నం, చైతన్యకు అందజేశారు. కార్యక్రమంలో ఎడ్ల సుబ్బారావు, వేణుబాబు, గోపిశెట్టి సుబ్బారావు, గోపిశెట్టి వెంకటేశ్వరరావు, జంపా శ్రీను, జంపా హరీష్, గోపిశెట్టి శివబాబు, శ్రీనివాసరావు, కిషోర్ పాల్గొన్నారు.



మంత్రి తుమ్మల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం



మంత్రి తుమ్మల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్, సీపీఎం నాయకులు

వేంసూరు,జూన్20 ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే రోడ్డుకు వేంసూరు వద్ద ఎగ్జిట్ మంజూరు చేయించినందుకు మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఎగ్జిట్ వద్ద మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫ్లెక్సీకి క్షీరాభిషేకం నిర్వహించారు. గ్రీన్‌ఫీల్డ్ హైవేలో వేంసూరు వద్ద ఎగ్జిట్ కోసం తుమ్మల కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ ఎగ్జిట్ వల్ల సత్తుపల్లి, దమ్మపేట, వేంసూరు, చాత్రాయి మండలాలకు వెళ్లేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇదే లక్ష్యంతో సీతారామ ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తారని తెలిపారు. తద్వారా జిల్లా సస్యశామలం అవుతుందన్నారు. ఈ ఎగ్జిట్ మంజూరుకు కృషిచేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్‌రెడ్డి, మర్లపాడు ఎంపీటీసీ రాఘవరెడ్డి, కాంగ్రెస్, సీపీఎం నాయకులు వెల్ది జగన్మోహన్‌రావు, ఎండీ.ఫైజుద్దీన్, కొత్తా సత్యనారాయణ, ఎర్రా వెంకటేశ్వరరావు, దుగ్గిరాల అశోక్, బొమ్మన బోయిన వెంకటేశ్వరరావు, రాసూరి గంగరాజు, తక్కెళ్లపాటి గోపాలకృష్ణ, ఎర్రా సత్యనారాయణ, వేల్పుల తుంబూరి రామిరెడ్డి, నున్నా రంగారావు, మల్లెల నాగేశ్వరరావు, బుచ్చాలు, కుక్కపల్లి శ్రీనివాసరావు, గడిపర్తి రాంబాబు, మామిళ్లపల్లి వెంకటేశ్వరరావు, సురేష్, వేణు, బి.గాంధీ, బాషా పాల్గొన్నారు.

జలవనరులశాఖ కార్యాలయంలో

ఇష్టారాజ్యంగా విధులు

ఆంధ్రజ్యోతి నిఘా

కల్లూరు, జూన్20: కల్లూరులోని ప్రధాన జలవనరుల శాఖ సర్కిల్, ఈఈ కార్యాలయాలు ఉద్యోగుల ఇష్టారాజ్యంగా మారింది. అధికారుల పర్యవేక్షణ లోపంతో 11.20 నిమిషాల వరకు కూడా (95 శాతం వరకు) వారు తమ విధులకు హాజరు కావటం లేదు. గురువారం ఉదయం 'ఆంధ్రజ్యోతి' ఆయా కార్యాలయాలను సందర్శించగా అధికారులు, ఉద్యోగులు సకాలంలో విధులుకు హాజరు కాక పోవటంతో ఆయా కార్యాలయాల్లో గల చాంబర్లలోని కుర్చీలు ఖాళీగా వెక్కిరిస్తున్నాయి. సర్కిల్ కార్యాలయంలో 25మంది ఉండగా కేవలం అటెండర్ మాత్రమే వచ్చి తలుపులు తెరిచారు.ఖమ్మం, సత్తుపల్లి ప్రాంతాల్లో నివాసం ఉంటూ విధులు ఆలస్యంగా వస్తున్నా- వారిపై ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదు. అధికారులు, ఉద్యోగులు సమయపాలన పాటటి ంచక పోవటంతో గురువారం ఆయా కార్యాలయాలు ఎక్కువ శాతం ఖాళీ కుర్చీలతో వెక్కిరిస్తున్నాయని చెప్పవచ్చు.



కల్లూరులోని జలవనరులశాఖ కార్యాలయం, ఉదయం 11.15కు విధులకు వస్తున్న ఉద్యోగులు



అధికారులు రాకపోవటంతో ఖాళీగా ఉన్న కార్యాలయంలోని కుర్చీలు

రైతులు పంట మార్పిడి చేయాలి

జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల



మాట్లాడుతున్న విజయనిర్మల

నేలకొండపల్లి, జూన్20: రైతులు తప్పనిసరిగా పంట మార్పిడి పద్దతులను అవలంభించాలని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల సూచించారు. నేలకొండపల్లిలోని వాసవీభవన్‌లో గురువారం భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన రైతుఅవగాహన సదస్సులో మాట్లాడారు. రైతులు ఎప్పటికప్పుడు నూతన సాగు విధానాలను అవలంభించాలన్నారు. అదే సమయంలో తప్పనిసరిగా భూసార పరీక్షలను చేయించుకోవటం ద్వారా, ఏపంట సాగు చేయొచ్చో తెలుసుకుని సాగు చేయాలన్నారు. ఈ సదస్సులో పలువురు వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. మేలైన సాగు పద్దతులను అనుసరించటం ద్వారా అధిక దిగుబడులను పొందవచ్చన్నారు. రైతు భరోసా జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం గిట్టుబాటు ధరను ఇస్తే ఈపథకాలు మనకు అవసరం లేదన్నారు. కార్యక్రమంలో ఉద్యానాధికారి రమణ, శాస్త్రేత్తలు రుక్మిణా, నాగస్వాతి, ఫణిశ్రీ, రవికుమార్, ఏడీఏ విజయచంద్ర, ఏఓ అరుణకుమారి, సదస్సు కన్వీనర్లు యలమద్ది లెనిన్, చావా గణపతిరావు, మచ్చా రఘుపతిరావు, మాజీ అధ్యక్షులు గెల్లా జగన్మోహన్‌రావు, నెల్లూరి వీరబాబు, వెల్లంపల్లి శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్, కార్యదర్శి దండా రవీంద్ర, తెల్లగొర్ల లింగస్వామి,భవనాశి దుర్గారావు, కోదూరి వెంకటాచారి, పచ్చా తిరుపతయ్య, గెల్లా వెంకటరమణగుప్తా, వాసం లక్ష్మయ్య, బోనగిరి యుగంధర్, చిట్లా భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మామిడి మొక్కల పంపిణీ

భక్తరామదాసు సర్వీస్ సొసైటీ సభ్యుడు, మల్లికార్జున మెడికల్ యజమాని ఓరుగంటి నారాయణరావు సదస్సుకు వచ్చిన రైతులకు దాదాపు 200 మామిడి మొక్కలను అందించారు. మామిడి మొక్కలు అందచేసిన నారాయణరావును పలువురు అభినందించారు.

ప్రతీఒక్కరు అల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

వైరా,జూన్20: ప్రతీ ఒక్కరూ అల్బెండాజోల్ మాత్రలు వేసుకోవాలని వైరా మునిసిపాలిటీ పరిధిలోని తెలంగాణ గురుకుల బాలికల పాఠశాలలో గురువారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. మునిసిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్ విద్యార్థులకు నులిపురుగుల నివారణ టాబ్లెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వేణు, పీహెచ్‌సీ డాక్టర్ ఉదయలక్ష్మీ, డాక్టర్ ఎం.శారదా, ప్రిన్సిపాల్ బత్తుల రమాదేవి, జడ్పీకోఆప్షన్ సభ్యుడు షేక్.లాల్‌మహ్మద్, మధిర ఐసీడీఎస్ ఏసీడీపీవో ధనమ్మ, సూపర్‌వైజర్ మాలతీ, పీహెచ్‌సీ సీహెచ్‌వో ధనలక్ష్మీ, సూపర్‌వైజర్‌లు యాదయ్య, అనంతరాములు, ఏఎన్‌ఎంలు, కాంగ్రెస్ నాయకుడు సూర్యదేవర శ్రీధర్ పాల్గొన్నారు.

సత్తుపల్లి: బాలుర హైస్కూల్‌లో విద్యార్థులకు ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. వేంసూరు మండలం వెంకటాపురానికి చెందిన 60మంది డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మట్టా దయానంద్ విజయకుమార్ ఉన్నారు.



మాత్రలు వేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

కల్లూరు: కల్లూరులోని శాంతినగర్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో ఎంపీటీసీ కొండూరి కిరణ్‌కుమార్ పిల్లలకు నులిపురుగుల ట్యాబ్లెట్లను తినిపించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో దామోదరప్రసాద్, హెచ్ఎంనివేదితలు విద్యార్థులకు ట్యాబ్లెట్లను మింగించారు.

ముదిగొండ: అల్బెండాజోల్ మాత్రలు రక్తహీనత నుంచి కాపాడతాయని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సూచించారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక జడ్పీఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఆల్బండాజోల్ మాత్రలను ఎంపీపీ హరిప్రసాద్ వేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దామోదర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి, డాక్టర్లు చంద్రప్రకాష్, అమూల్య పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడ జడ్పీఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి రత్నమనోహర్, హెచ్ఎం ప్రసూన, హెల్త్ సూపర్‌వైజర్లు కె.పెద్దపుల్లయ్య, మీరమ్మ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్రీకాంత్, సీహెచ్‌వో భాస్కర్ పాల్గొన్నారు.

ఏన్కూరు: ఏన్కూరు ఉన్నత పాఠశాలలో అల్బెండజోల్ మాత్రలు వేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం కూరాకుల సైదయ్య, పీహెచ్‌సీ వైద్యాధికారులు రాములు, మౌనిక, సీహెచ్‌వో శివరాజు, ఏఎన్ఎం అరుణ, ఆశావర్కర్లు అనురాధ, స్వాతి, లక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ జి.వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్: మండల పరిదిలోని జలగంనగర్‌లోని మైనార్టీ హాస్టల్‌లో గురువారం నులిపురుగుల నివారణ మందులను ఎంపీపీ బెల్లం ఉమా చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీదేవి పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషనకార్డులు ఇవ్వాలి

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 20: అర్హత కలిగిన పేదలకు ప్రభుత్వం వెంటనే రేషన్‌కార్డును మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కమిటి సభ్యులు మహ్మద్ సలామ్ డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మంలో నిర్వహించిన పార్టీ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో రేషన్‌కార్డును అధికారులు అర్హతగా అడుతున్నారని వివరించారు. ఈ సమావేశంలో నాయకులు రవీందర్ నాయక్, సుమన్, సురేశ్ పాల్గొన్నారు.

ఉపకార వేతనాలను అందించాలని వినతి

ఖమ్మంచర్చికాంపౌండ్, జూన్20: బీసీ విద్యార్థులకు విదేశీ విద్యాపథకం కింద ఉపకార వేతనాలను అందించాలని గురువారం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి ఖమ్మంలో వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో విదేశీ విద్యాపథకానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల భవిష్యత్‌ను కాపాడాలని ఆ వినతిపత్రంలో విన్నవించారు.

భూసమస్యల పరిష్కారానికి సభలు

తిరుమలాయపాలెం, జూన్20: గ్రామాల్లో అపరిష్కృత భూసమస్యల పరిష్కారించేందుకుగాను గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ బీవీ రామకృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని గోల్‌తండా, జింకలగూడెం తదితర గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ఈ సమావేశం ఆర్ఐలు వీరయ్య, లహరి, డీటీ నరసింహారావు, పాల్గొన్నారు.

రుణమాఫీని వెంటనే అమలు చేయాలి

కొణిజర్ల,జూన్20: రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రగతిశీల రైతుసంఘం ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డీటీకి వినతిపత్రం అందించారు. రుణమాఫీ కోసం రైతులు ఎదురు చూస్తున్నారని ప్రతినిధి బృందం నాయకులు వడ్డే సత్యం, మేడి కొండలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతరాములు, పెద్దవెంకటి, చింతల వెంకటేశ్వర్లు, కంకాణాల అర్జునరావు, గడ్డం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

ఖమ్మంఖానాపురంహవేలి,జూన్20:టీజీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని గురువారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఉపప్రధాన కార్యదర్శి పాటి అప్పారావు ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టికి విన్నవించారు. నగరంలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. దీనిపై క్యాబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారని సంఘం నాయకులు తెలిపారు.

భట్టికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు

బోనకల్,జూన్20: చింతకాని పర్యటనకు బోనకల్ మీదుగా వెళ్తున్న భట్టికి గురువారం బోనకల్ పంచాయతీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇప్పించేలా చూడాలని సీనియర్ పాత్రికేయులు తేనే వెంకటేశ్వర్లు, రేగళ్ల శ్రీనివాస్ కోరారు. తొందరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు.

పౌరులకు చట్టాలపై అవగాహన అవసరం

ఖమ్మంలీగల్, జూన్20: వివిధ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగులకు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయసేవాధికారసంస్థ తరపున చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మామిడి హనుమంతరావు పేర్కొన్నారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ సంస్థ సౌజన్యంతో గురువారం కరుణగిరి ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో వివరించారు. ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించేవిధంగా న్యాయ విజ్ఞానసదస్సులు నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ యం.వలరాజు, ఏఐడి సంస్థ డైరెక్టర్ పి.ఎస్.ఎస్ హరిప్రసాదరావు, కో ఆర్డినేటర్స్ కె.శ్రీనివాస్, రాజేష్ పాల్గొన్నారు.

డ్రగ్స్‌మాఫియాపై అవగాహన సదస్సులు

డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడ రమేశ్

ఖమ్మంసంక్షేమవిభాగం,జూన్20:డ్రగ్స్‌మాఫియాపై యువతకు అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేశ్ వెల్లడించారు. సీపీఎం జిల్లాకార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నాయకులు సర్వేలు చేపట్టి ఆ తర్వాత ఉద్యమ కార్యచరణ చేయాలని సూచించారు. నాయకులు జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్ చింతల రమేశ్, సత్తెనపల్లి నరేశ్, పటాన్ రోషి, నికాన్, శీలం వీరబాబు, కూరపాటి శ్రీను, గుమ్మ ముత్తారావు, బోడ్డు మధు, షేక్ నాగుల్‌మీరా, రావులుపాటి నాగరా పాల్గొన్నారు.

గోళ్లపాడు చెరువును సర్వే చేసిన అధికారులు

ఖమ్మంరూరల్,జూన్20: మండల పరిదిలోని గోళ్లపాడు చెరువును నీటిపారుదల శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. ఇటీవల ఓ మట్టి వ్యాపారీ ఇటుకల తయారీ వ్యాపారులు పదివేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించారని కలెక్టర్‌కు కొందరు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు నీటిపారుదలశాఖ, భూగర్భ గనుల శాఖల అధికారులు చెరువును సర్వే చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈఈ నాగప్రియాంక, ఆర్ఐలు, వర్క్ ఇన్స్‌పెక్టర్‌లు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ వితరణ

వైరా,జూన్20: గ్రేట్ విజన్‌క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మీ ఆధ్వర్యంలో మండలంలోని పాలడుగుకు చెందిన మోదుగు మణికి గురువారం కుట్టుమిషన్‌ను వితరణగా అందజేశారు. గంగవరపు కిషన్‌రాయ్ జన్మ దినాన్ని పురస్కరించుకొని అందజేశారు. కార్యక్రమంలో లగడపాటి ప్రభాకర్‌రావు, తోటకూర శ్రీకాంత్,ఉయ్యూరి రామకృష్ణ,మహాలక్ష్మీ పాల్గొన్నారు.

సత్తుపల్లిలో అంతర్జాతీయ యోగా డే

సత్తుపల్లిరూరల్,జూన్20:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గురువారం సత్తుపల్లిలోని మసీద్‌రోడ్‌కు చెందిన శ్రీ రామచంద్ర మిషన్ (హార్ట్‌ఫుల్‌నెస్) ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి యోగాపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అభ్యాసీలు ఎన్ఎస్ఎన్‌వి.రమణ ఉపేంద్ర, మాస్టర్ పరశురాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆశ్రమం మేనేజర్ నల్లబోతుల కృష్ణ, కల్పన, పద్మావతి, సామ్రాజ్యం పాల్గొన్నారు.

కిష్టారం ఓసీ సమీపంలో రెండు రోడ్డు ప్రమాదాలు

సత్తుపల్లిరూరల్,జూన్20: మండల పరిధిలోని కిష్టారం ఓసీ సమీపంలో రెండు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ సంఘటన గురువారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. కంటెయిన్ లారీ వైజాగ్ నుంచి ఖమ్మం వైపు చెప్పుల లోడు వెళుతుండగా అదుపుతప్పి రోడ్డు పక్కకు అతివేగంగా వెళ్లి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టగా డ్రైవర్ స్వల్పగాయాలతో బయట పడ్డాడు. అదేవిధంగా తెల్లవారు జామున కిష్టారం నుంచి సత్తుపల్లి వైపు వస్తున్న కారు అదుపుతప్పి రోడ్డు పక్క నున్న చెట్టును ఢీకొనగా డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదాలపై పోలీసులు ఫిర్యాదు అందకపోవడంతో పూర్తి వివరాలు తెలియరాలేదు. కాగా కిష్టారం ఓసి నుంచి సమంత వై-జంక్షన్ మధ్యలో ఈ రెండు ప్రమాదాలు చోటు చేసుకోగా బుధవారం రాత్రి సత్తిపండు అనే యాచకుడిని గుర్తుతెలియని వాహనం ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే.

పాడిఆవుకు అంతిమ సంస్కారాలు

సత్తుపల్లిరూరల్, జూన్20: మండల పరిధిలోని పరిధిలోని నారాయణపురంలో ఆవుకు ఘనంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. విద్యుత్ శాఖవారు రోడ్డు పక్కన కనీస భద్రత లేకుండా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయటంతో విద్యుదాఘంతో ఆవు చనిపోయిందని యజమాని, మాజీ సర్పంచ్ దేశిరెడ్డి రంగారెడ్డి తెలిపారు. దీని విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని అన్నారు. విద్యుదాఘాతానికి బలైన ఆవు గ్రామంలో ప్రతిఒక్కరికి తెలిసిన సాధుజంతువు. గ్రామంతో పాటు చుట్టుపక్కల ఎక్కడ ఏ శుభకార్యం జరిగినా, ఆలయ ప్రతిష్ఠలకు పాడిఆవునే తీసుకెళ్తారని చెప్పారు. కన్న బిడ్డలాగా సాదుకున్న ఆవు మృత్యువాతకు గురవ్వడంతో బాధిత రైతు రోదన ఆపతరం కాలేదు. అనంతరం ఆవుకు అంత్యక్రియలు నిర్వహించగా గ్రామస్థులు పసుపు, కుంకుమలు జల్లి పూలమాలలు వేసి సాంప్రదాయ బద్ధంగా ఖననం చేశారు.



నూతన పద్ధతుల్లో అంగన్వాడీ కేంద్రాల్లో బోధన

సీడీపీఓ కమల ప్రియ

ఖమ్మంరూరల్, జూన్20: మారుతున్న కాలానికి అనుగుణంగా అంగన్వాడీ కేంద్రాల్లో నూతన పద్ధతిలో విద్యాబోధనకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఐసీడీఎస్ సీడీపీఓ కమల ప్రియ తెలిపారు. మండల పరిధిలోని మద్దులపల్లిలోని యూత్ ట్రైనింగ్ సెంటర్లో గురువారం నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్యా సిలబస్‌పైన మాస్టర్ ట్రైని శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. షకీరా మహిళా ప్రాంగణ ఇన్‌స్ట్రక్టర్ హిమబిందు, బ్లాక్ కోఆర్డినేటర్ షామిలి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ ఈ నవీకరణ విధానంపై అన్ని ప్రాజెక్టుల నుంచి ఒక్కొక్క సూపర్‌వైజర్ శిక్షణ తీసుకుని వచ్చారని వారిద్వారా ప్రాజెక్టులోని మిగిలిన సూపర్వైజర్స్, అంగన్‌వాడీ టీచర్లకు మూడు రోజులపాటు శిక్షణ ఇస్తారని చెప్పారు. చిన్నారులకు బాల్యం నుంచే శిక్షణ ఇవ్వాలని పూర్వ ప్రాథమిక వయసులో అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు పిల్లలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రాల బలోపేతం చేయడానికి క్రమశిక్షణ, ఆటపాటలతో నవీకరించిన బోధన చేయడంతో పాటు వారి ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని కేంద్రాల ద్వారా అందిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ ఉషారాణి, సూపర్వైజర్‌లు సంధ్యారాణి, అరుణ, జ్యోతి, సువర్చల, సావిత్రి, రాజకుమారి, లక్ష్మీ, అమ్మన్, రాజా, విజయలక్ష్మీ, గీత అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీడీపీవో

'జూదం, అక్రమ వ్యాపారాలకు ఆ అధికారి అండ'

పెనుబల్లి,జూన్20: సత్తుపల్లి రూరల్ సర్కిల్ పరిధిలోని ఓ అధికారి పేకాట, ఇసుక అక్రమ రవాణా, రేషన్ బియ్యం అక్రమ వ్యాపారుల నుంచి భారీ మొత్తంలో సొమ్ములు దండుకొని ప్రైవేట్ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకున్నారని జోరుగా ప్రచారం జరుగుతోంది. ఆ అధికారి పేకాట నిర్వాహకులకు అభయహస్తం ఇచ్చి జూదం ఆడటానికి స్వేచ్ఛ కల్పించి నెలవారీ ముడుపులు దండుగా తీసుకుంటున్నారనే ఆరోపణలు ఇప్పుడు రూరల్ సర్కిల్‌లో కోడైకూస్తుంది. సత్తుపల్లి రూరల్ పరిధిలోని వేంసూరు, పెనుబల్లి, కల్లూరు మండలాలు ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో ఉండటంతో రేషన్‌బియ్యం, ఇసుక అక్రమ రవాణా, పేకాట నిర్వహణలు భారీగానే జరుగుతున్నాయి. అయితే కొద్దినెలల క్రితం సత్తుపల్లి రూరల్ సర్కిల్‌కు చెందిన ఓ అధికారి ఛార్జ్ తీసుకోవడంతో అక్రమం చీకటి వ్యాపారులకు పండగే పండుగలా మారింది. రేషన్ మాఫియా, ఇసుకాసురులు, పేకాట రాయుళ్ల నిర్వాహకుల నుంచి నెలవారీ ముడుపులు భారీగానే దండుకుంటున్నారనే ఆరోపణలు గట్టిగా విన్పిస్తోన్నాయి. ఇప్పటికే ఈ అధికారిపై ఆంధ్రా అసెంబ్లీ ఎన్నికల బెట్టింగుల్లో లక్షలు చేతులుమారుతున్న తరుణంలో సెటిల్‌మెంట్లలో తలదూర్చడంతో మంత్రికి బాధితులు ఫిర్యాదు చేయడంతో ఆ అధికారికి ఫోన్ చేసినప్పటికీ స్పందించలేదు. దీంతో మంత్రి ఆగ్రహానికి ఆ అధికారి గురైనట్లు రాజకీయ నాయకులు చెబుతున్నారు. అయితే ఈ విషయంపై మంత్రి సీరియస్‌గా ఉండటంతో రాజకీయ నాయకులతో ఆ అధికారి మంత్రితో మాట్లాడి వ్యవహారాన్ని సర్దుబాటు చేసుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఈ విషయమై సర్కిల్ అధికారి తీరుపై కల్లూరు ఏసీపీ రఘును వివరణ కోరగా ఆ అధికారి విషయం ఖమ్మం సీపీ పరిధిలో ఉందని తెలిపారు.

నీట్ పరీక్షల లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి

సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ఖమ్మం సంక్షేమ విభాగం, జూన్ 20: నీట్ పరీక్షల లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలని, సుప్రీం కోర్టు జడ్జీతో తక్షణమే విచారణ చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. నీట్ పరీక్షల నిర్వాహణలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ సీపీఎం జిల్లా కమిటీ, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇటీవల కాలంలో ఎన్టీఏ నిర్వహించిన యూజీ ఎన్ఈటీ పరీక్షలు విఫలం కావటంతో పరీక్షలను క్యాన్సిల్ చేశారని ఆదే తరహాలో నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, తాళ్లపల్లి కృష్ణ, పిన్నింటి రమ్య, ఎస్కే బషీర్, ఆర్ ప్రకాష్, బండారు యాకయ్య, చింతల రమేశ్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఎం, ప్రజాసంఘాల నాయకులు

ఎన్‌టీఏ ను రద్దు చేయాలి

జాతీయ పరీక్షలను నిర్వాహణలో విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని కేంద్ర ప్రభుత్వం వెంటన రద్దు చేయాలని వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల జిల్లా బాధ్యులు డిమాండ్ చేశారు. గురువారం గిరిప్రసాద్ భవన్‌లో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేశ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడారు. నీట్, నెట్ పరీక్షల నిర్వాహణలో వరసగా ఎన్‌టీఏ విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆయాసంఘాల నాయకులు ఇటికాల రామకృష్ణ, ప్రవీణ్, వంగూరి వెంకటేష్, బషిరుద్దీన్, శ్రావణ్ కుమార్, మస్తాన్, లక్ష్మణ్, రాకేష్ పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే రాగమయి కృతజ్ఞతలు

సత్తుపల్లి: రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇచ్చిన హామీ మేరకు గ్రీన్‌ఫీల్డ్ జాతీయ రహదారిపై రెండు చోట్లా ఎగ్జిట్, ఎంట్రీలు మంజూరు చేయటంతో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి కృతజ్ఞతలు తెలిపారు. వేంసూరు మండల కేంద్రంతో పాటు కల్లూరు మండలం లింగాల వద్ద ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిపై ఎంట్రీ, ఎగ్జిట్ ఏర్పాటు చేయాలని భారత జాతీయ రహదారుల నిర్వహణ సంస్థ నుంచి అనుమతులు వచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతో రైతులు, ప్రజల ఇబ్బందులు తొలగిపోనున్నాయని అన్నారు. నియోజకవర్గంలో చెరువులను కొద్దికాలంగా సందర్శిస్తూ వస్తున్నామని, ఆక్రమణలు గురైన వాటిపై సర్వే చేయించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు



ఖమ్మంవ్యవసాయం, జూన్20: ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్‌ను గురువారం జిల్లా అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అవుట్ సోర్సింగ్ అధ్యక్షుడు బుర్రి వినోద్‌కుమార్, మహ్మద్‌అల, ఈ ఎండీ యాకుబ్‌పాషా, నవీన్, శేషు, మూర్తి, అనిల్‌నాయక్, చంద్రశేఖర్, హరీష్, ఖలీల్ పాషా, కళ్యాణచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం

సత్తుపల్లిరూరల్, జూన్20: పట్టణంలోని కల్పతరువు రోడ్డుకు చెందిన చిట్టిబొమ్మ రామకృష్ణ తల్లి అంజమ్మ గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. మృతివార్త తెలుసుకున్న ఖమ్మం నేత్రనిధి బాధ్యులు కుటుంబ సభ్యుల అనుమతితో అంజమ్మ నేత్రాలను సేకరించారు.